# జైమిని Jaimini

## Astrological Bi-lingual monthly e-magazine

*(Available in 'Telugu' and 'English' languages)*

**September 2017**



# Jaimini



## Astrological Bi-lingual Monthly eMagazine

## Telugu & English


**Founder Editor- Sampath kumar Medavarapu**

**Editor- Shanmukha Teli**

**Volume-1 ; Issue-3** **7-9-2017** **సంపుటి- 1సంచిక-3**


श्लो॥ दशा प्रबन्धेन विचिंतयेत् दृढम्
दृढेतरं चाऽष्टकवर्ग गोचरैः
दृढाऽदृढं योगवशेन चिंतयेत्
इति त्रिधा जातक सूक्ष्म संग्रहः ॥

Dṛḍha karma can be Known by present Daśā Adṛḍhakarmā by Aṣṭakavarga-Gocāra [Transit ],Dṛḍhādṛḍhakarmā by Yoga.Thus the micro level technique of the predictions.

## The best articles in “Aug 2017”


1- Upapada Lagna (UL) - Upapadam (UP)- Y.V.L.N Prasad

2- ఉపపదము & అవివాహిత జాతకములు- సత్యారావు.పి

3- “పదనాథాంశ దశ”- శ్రీవేమూరి వారి విధానం- దిలీప్ తూమాటి

# Jaimini

## Astrological Bi-lingual

## Monthly eMagazine

## Telugu & English

www.jaimini.org

sampathkumar57@gmail.com

Volume-1 ; Issue-3 Sep 2017

Editors-

Sampath kumar Medavarapu – Shanmukha Teli

Panel of Scholars

1-Dileep .T

2-Guru Rajesh

3-YVLN Prasad

4-Chandrasekhar Rao

5-Viswnath .N

6-SatyaRao.P

7-kedar.T

8-K.Nirmala Devi

9-Dr. Sunadari Prakhya

10-N.Kamala Devi

11-P.Nanaji Patnaik

12-P.V.Ramana

## CONTENTS

1-సంపాదకీయం- షణ్ముఖ తేలి

2-జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

3-" పదనాధాంశ దశ" – వివాహ కాల నిర్ణయము

- పెళ్ళకూరు వెంకట రమణ [ మలేషియా ]

4- The greatest Indian Astrologers-1
- Sampath Kumar. M

5- Quiz-1 {శాసన సభ ఎన్నికలు}

6-Your technical difficulties solved-

7- చర నవాంశ దశ [39వ దశ]-సంపత్ కుమార్.M

8-ఎందుకు జ్యోతిష్య శాస్త్రం అభ్యసించాలి ?

-Y.V.L.N.Prasad

9 -Argala – The Linchpin-Shanmukha .T

10- జైమిని విధానంలో జాతక విశ్లేషణ-1

-చంద్రశేఖర రావు.Ch

11- 9-Quiz –2 [ లోక్ సభ ఎన్నికలు ]

12- "parents death"-Niryana Shula Dasa

-Dipleep.T

**Next Issue features....................**

Kindly send your opinion on

"The best article"

Before 30-09-2017

# సంపాదకీయం


జైమిని జ్యోతిష పండితులకు అభ్యాసకులకు **దసరా** శుభాకాంక్షలతో ఈ సెప్టెంబర్ నెల సంచిక ను మీ ముందుకు తెస్తున్నాము. ఈ జైమిని విధానం సులభమైనది. కాని తరాల తరబడి నిర్లక్ష్యానికి లోనై మరియు సంప్రదాయ కుటుంబ పరంపరలో మాత్రమే కాపాడబడిన కారణం మూలాన ఈ విధానం లో నేటి తరాలకు అవసరమైన సరళీ కరణం జరుగలేదు. అయినప్పటికి, **శ్రీ పి. యస్. సుబ్రహ్మణ్య శాస్త్రి, శ్రీ ఇరంగంటి రంగచార్య, శ్రీ కె యన్ రావు, శ్రీ సంజయ్ రథ్, శ్రీ సంపత్ కుమార్** మున్నగు పండితుల మూలాన ఆ సరళీకరణ ప్రయత్నం లో చాలా ముందడుగు పడిందనే చెప్పాలి. దాన్ని కొనసాగించాల్సిన అవసరం చాల వున్నది. ఆ ప్రయత్నం లో ఒక భాగమే జైమిని విధానం లో మరుగున పడిన ప్రాచీన గ్రంథాలైన **"జాతక రాజం", "వాంఛానాథీయం"** మొదలైన గ్రంథాల పరిష్కరణ, పునర్ముద్రణ మరియు జైమిని వాట్సాప్ శిక్షణ,www.jaimini.org మొదలైనవి. ఆ కృషిని ముందుకు తీసుకువెళ్లడానికి ఈ మ్యాగజైన్ ఉపకరించాలి. దానికి మీ అందరి తోడ్పాటు అభ్యర్థిస్తున్నాము.

జైమిని సూత్రం ఎన్ని అధ్యాయాలు అనే ప్రశ్న తరతరాలుగా ఉన్నప్పటికి, సోమనాథుడు తాను రచించిన "జ్యోతిష కల్పలత" లో 8 అధ్యాయాలు గా వివరిస్తూ,, అందులో 4 అధ్యాయాలు గణిత భాగంగా పేర్కొన్నాడు. మిగిలిన 4 అధ్యాయాలు ఫలిత భాగమైనప్పటికీ, అవి కూడ సమగ్రం గా దొరకలేదు. మద్రాస్ అడయార్ లైబ్రరీ నందు ఉన్న ఒకే ఒక్క తాళపత్ర గ్రంథం లో కూడా 4 అధ్యాయం 2వ పాదం వరకే ఉన్నది. ఇది ఇలావుంటే, మిత్రులు శ్రీ రవీంద్ర భగవత్ గారి సౌజన్యం తో మాకు లభ్యమైన మిగిలిన అధ్యాయాలు తెలుగు వారి సౌలభ్యం కోసం తెలుగు వ్యాఖ్యానాన్ని శ్రీ సంపత్ కుమార్ గారి "సంపత్కరీ" వ్యాఖ్య గా ఈ మ్యాగజైన్ లో సీరియల్ గా అందిస్తున్నాము.

కొన్ని ప్రాచీన గ్రంథాలలో దశా ఫలిత విధానం లో ముఖ్యం గా ఆయుర్దాయ **దశల్లో వర్షచర్య** ను ఉపయోగించటం గమనించవచ్చు. ఆ విధంగా మరగున పడిన గ్రంథాల పరిశీలన ద్వారా జైమిని శాస్త్రాన్ని నేటి తరాలకు సరిపడే విధంగా పునర్నిర్మించవచ్చు. ఉదాహరణకు, గత సంచిక లో 5వ అధ్యాయ వ్యాఖ్య లో సూత్ర సంఖ్య 5-1-18, 19, 20, 21 లో ప్రశ్న ఫలితాలను, సూత్ర సంఖ్య 5-1-16, 17 లో గోచార ఫలితాలు వివరించే విధాన ప్రస్తావన వున్నది. జైమిని ప్రాథమిక విషయాల పై కూడా వ్యాసాలు పంపవచ్చు.నిజానికి ప్రతి సంచిక లో ఒక్క వ్యాసమైనా అటువంటిది వుండాలని నా భావన. **-Shanmukha.** స్వస్తి

## Un-published *5th Chapter* of "Upadesa Sutras"

**ఈ అముద్రిత జైమిని ఉపదేశ సూత్ర పఞ్చమాధ్యాయము శ్రీ శ్రీపాద వేంకటరమణ దైవజ్ఞుల నుండి శ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రి గారి ద్వారా శ్రీ రవీంద్ర భగవత్ గారికి చేరినది. వీరి ద్వారా సంపత్ కుమార్ వద్దకు చేరినది. దీనిని సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానముతో ప్రప్రథమముగా ఈ ఇ-మాగజైన్ లో ప్రచురించుచున్నాము.**



- సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- మేడవరపు సంపత్ కుమార్ -కాకినాడ

### జైమినీ సూత్రేషు పఞ్చమాధ్యాయ: సవ్యాఖ్య:

### పఞ్చమాధ్యాయ:- ప్రథమపాద: { 58 సూత్రాణి }

### అథ పఞ్చమాధ్యాయే ప్రథమ: పాద:

గత సంచిక తరువాయి.........................................................................................

**నైవేహ చతుష్టయానాం 5-1-23**

సంస్కృత వ్యాఖ్య:-చతుష్టయానాం=కంటకానాం ,మధ్యే లగ్న-సప్తమయోరేవప్రాధాన్యం, చతుర్థ కర్మయోగే న సంభవతీతి భావ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం-యోగ విషయములో నాలుగు కేంద్ర స్థానములలోనూ, 1-7 స్థానములే ప్రముఖముగా ఫలితములిచ్చును. 4-10 స్థానములు అంతగా ఫలించవు.

**పాపే పరత: ప్రవర్తత ఇతి లక్ష్మ 5-1-24**

సంస్కృత వ్యాఖ్య:-పాపగ్రహ యోగేసతి పరతస్తు త్రికోణమేవేతి భావ:{ చర-స్థిర-ద్విస్వభావేషు బలాధికేషు శుభేషు తత్సామ్యం కల్పనీయమితిభావ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం-పాపగ్రహములు కలసినపుడు , శుభగ్రహములు గల త్రికోణ స్థానములే బలమైనవి అగును. వాటిలో కూడా చర-స్థిర-ద్విస్వభావ రాశులు ఉత్తరోత్తరా బలమైనవి.వాటి సామ్యమును పరిశీలించవలయును.

**లేయ-కర్మ-లాభేశ విబలాత్కునఖీ 5-1-25**

సంస్కృత వ్యాఖ్య:- లేయ-కర్మలాభే విబలాశ్చేత్ కుష్టీ కునఖీ వా భవతీతి భావ:। ఉష్టిత రూపస్య యథా యథా నిర్దేశ: పృథ్వీ వా పృథక్కారక స్వరూప సకాశాన్మణిషూచ్చావశిష్ట ధవళేషు యథాయథా సంభవతి తథా తథా ఊతితూ్భతాధికత్వాజనీ మహారోగా: సంభవంతీతిభావ: । ఉక్త పంచ భౌతికేషు పంచతత్త్వాభిమాని ప్రాప్త తస్మిన్ క్షణకాలే విశేష: స ఏవేతి। పాంచభౌతిక గ్రహాణామిత్యత్ర అగ్ని-భూమిరాకాశోంబుమరుద్గణాణామధిపాం కుజాదితా: గ్రహా: యథాభాగముపస్థితా: ।తథా దేశే కాలే తన్మూలతో హానివృద్ధిరపి వాచ్యమిత్యర్థ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- లేయ-కర్మలాభ[ కటపయ రీత్యా ] =1-3-7 స్థానములందు బలహీన గ్రహములిన్నయెడల చర్మరోగి లేదా పుచ్చిన గోళ్ళు కలవాడగును. స్ఫటిక మణి సన్నిధిలో ఏ ఏ రంగు పువ్వులున్న ఆ యా రంగులు అందు ప్రతిఫలించును. అదేవిధముగా ఆయా గ్రహముల స్వభావ కారకత్వములచే అనేక రోగములు తెలియవలెను.పంచభూతములను సూచించు కుజాది గ్రహములు వారున్న భాగములననుసరించి , అధికమూ లేదా అల్పమూ మొ॥ఫలితములు చెప్పవలయును.

## భావోపసంబంధే ఆకృతి: పురుషే 5-1-26

సంస్కృత వ్యాఖ్య:-ఉక్త గ్రహాణాం కామోపభోగాభ్యాముపసంబంధే,ఉపయోగసంబంధే చ ప్రాబల్యయోగో భవతీతి భావ: ।తద్యథా। తారాగ్రహేభ్య: ఆకృతియోగే ఉపయోగేఽపి శశక-మాలవ్య-అధియోగా: పూర్ణవసే సతి మహద్భవతీతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం-పైన చెప్పబడిన గ్రహములకు భోగయోగములు కలిగిన అనగా ఆకృతి యోగములు గానీ,పంచ మహాపురుష యోగములుగానీ పట్టినచో విశేష శుభ పహాలితములనిచ్చును.

## పదార్థ పుణ్యానాం యోగే యోగే 5-1-27

సంస్కృత వ్యాఖ్య:- పదార్థానాం లగ్న-సప్తమా: శత్రు-భాగ్యస్థానాం పుణ్యభావగ్రహ యోగేక్షణాభ్యాం ప్రాధాన్యత్వే ఫలప్రవాహం చ భవతీతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- 1-7-6-9 స్థానములందు శుభభావ అధిపతుల గ్రహములున్నచో , జాతకుడు శుభఫలితములు పొందును.

## పుష్టిస్తుష్టిశ్చ 5-1-28

సంస్కృత వ్యాఖ్య:-భావపుష్టి: ,తుష్టిం జనయతీతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- అపుడు పైన చెప్పిన భావములకు బలమూ- అధికమైన శుభయోగమూకలుగును.

## ద్రావకేషుగే శుభేషు రాజాన: । 5-1-29

సంస్కృత వ్యాఖ్య:- శుభేషు=శుభగ్రహేషు చతుర్థయో శుభగ్రహయోగేషు రాజానో=రాజ సంబంధినో భవంతీత్యర్థ: ।-

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- నాలుగు శుభగ్రహములలో ఎవరైనా కేంద్ర స్థానములందుండి ,ఇతర శుభ యోగములు పట్టినచో జాతకుడు ప్రభుత్వ సంబంధ మైన లేదా ఉన్నతస్థాయి వ్యక్తులవల్ల లాభమును – గౌరవమునూ పొందును.

## చంద్ర-సౌమ్యయో: ప్రాణీ హారక: 5-1-30

సంస్కృత వ్యాఖ్య:-చంద్ర- సౌమ్యయోర్మధ్యే బలిని పాపయోగే సతి ,ఫలప్రాప్తే: హారకో భవతీత్యర్థ:।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- చంద్ర-బుధులలో బలమైన గ్రహము ఇతర పాపగ్రహముతో కలసినచో అవయోగము కలుగును.[ ఇది అనుభవ సిద్ధమగుచున్నది ]

## శని-చంద్రయోర్ఘాతకస్య 5-1-31

సంస్కృత వ్యాఖ్య:- శని-చంద్రయోర్యోగే రాశియోగేఽపి, రాజయోగస్య హానిర్భవతీతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- శని-చంద్రులు కలసినపుడు కూడా రాజయోగము లేదా ఇతర శుభయోగము భంగమగును.

## శని-సూర్యయోరభిచారావధి: 5-1-32

సంస్కృత వ్యాఖ్య:-శని-సూర్యయో: యోగే సతి అభిచారాది పీడితో భవతి। అథవా అభిచారాది క్రియాకుశలోభవతీతి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- శని-రవులు కలసినపుడు ,జాతకుడు శతవులయొక్క అభిచార ప్రయోగములచే బాధలు పొందును.

## బుధ-శనిభ్యాంయథా ఖల్వాట:5-1-33

సంస్కృత వ్యాఖ్య:-బుధ-శనిభ్యాం యోగే యథోక్తభావే ఖల్వాటో భవతీత్యర్థ: ।
సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- బుధ-శనులు కలసియున్నచో జాతకుడు బట్టతల కలవాడగును.

## పూర్ణాంకే చాఽల్పమ్ 5-1-34

సంస్కృత వ్యాఖ్య:-రాహు-కేతుభ్యాం పూర్ణయోగే అల్పపూర్ణ-పూర్ణపూర్ణ-అల్ప ఇతి భావ: ।
సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం-పైన చెప్పిన గ్రహములకు చాయాగ్రహములైన రాహు లేదా కేతువు కలసినచో అల్పము-పూర్ణము- అత్యల్పమూ అను భేదములుగా ఫలితములుండును.

## బలహీనే భావేషు దశాయామేవ 5-1-35

సంస్కృత వ్యాఖ్య:-అష్టమే బలహీనే నాథే తదా రాహోస్సకాశాత్ ఆగత పూర్ణాయుర్యోగే రంధ్రే=అష్టమే పాపభూయిష్టే తద్దశాయామేవ మృత్యు:।
సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- అష్టమ స్థానము బలహీనమై, అష్టమాధిపతి రాహువుతో కలసినచో , అష్టమమందు పాపగ్రములున్నచో దీర్ఘాయువైననూ ఆ రాశి దశయందే జాతకుడు మరణము పొందును.

## త్రికోణే సర్వత్ర గ్రహాత్ 5-1-36

సంస్కృత వ్యాఖ్య:- గ్రహాల్లగ్నాత్ త్రికోణే పాపసంబంధే తత్రైవేతి భావ: । ఉక్తం చ-
శ్లో॥ త్రికోణాదష్టమే భావే యుద్ధాపాయముపాగతే [?]....సర్వత్ర కల్పనీయమితి భావ:।
సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- గ్రహమునుండి గానీ, లగ్నమునుండిగానీ త్రికోణ స్థానములో పాపగ్రహసంబంధమున్నచో , అశుభఫలితములు కలుగును.ఇది అంతటా వర్తించును.

## పాపేషు వా పాపే కామాద్యా 5-1-37

సంస్కృత వ్యాఖ్య:- పాపేషు= త్రిషడాయగతేషు,ప్రాబల్యమిత్యర్థ:।ఏవం సర్వత్ర శుభాశుభేషు ఫలాని పరికల్పనీయానీతి భావ:।
సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- 3-6-11 స్థానములందు పాపగ్రహములున్నచో శుభఫలితములు సంభవించును.ఈ విధముగా ఫలిత నిర్ణయము చేయవలయును.

**స్వభావ రూపేషు తతస్తేషామ్ 5-1-38**


సంస్కృత వ్యాఖ్య:- గ్రహాణాం యథా ధర్మ-కర్మ-క్రియాదిషు సాంప్రతికాలముక్తం భవతి తథా భావేషు సప్తమాంత పర్యంతం కల్పనీయమితి భావ: ।

సంపత్కరీ తెలుగు వ్యాఖ్యానం- గ్రహములకు ఏ విధముగా 3-11-12 స్థానములు వర్తమాన ఫలితములను సూచించునో, అదే విధముగా భావములలోనూ లగ్నమునుంచీ సప్తమ స్థానము వరకూ ఇహమునకు సంబంధించిన వర్తమాన ఫలితముల యోగములను చెప్పవలయును.

.............................................................................................................................**సశేషమ్ 8-8-2017**

## Book Reviews

**Authors are requested to send their books in 2copies for review .**
**Readers are also can submit the epitome of the astrological books either in Telugu or English.**



# “పదనాథాంశ దశ” – వివాహ కాల నిర్ణయము



-పెళ్ళకూరు వెంకట రమణ [ మలేషియా ]

ఫలిత నిర్ధారణకి కొన్ని శాస్త్రపరమయిన ధర్మాలను మెళుకువతో పరశీలించాలని ఋషి వచనం. జాతకాలలో యోగాలనేవి జీవితం మీద రకరకాలుగా ప్రభావాన్ని కలిగిస్తాయి. యోగాలలో కొన్ని స్థిర యోగాలు, కొన్ని తలవని తలంపు యోగాలు ఉంటాయి. ముఖ్యంగా పైవాహిక జీవన విషయంగా కొందరి జాతకాలలో యోగాలు ఆశ-నిరాశలను, విషాదాలను ప్రసాదిస్తాయి. శుభంలో అశుభం, సుఖంలో కష్టం చవిచూపిస్తాయి. ఈ విధంగా జాతకాలలో యోగాలు మంచివయినా, చెడ్డవయినా ఉంటూనే ఉంటాయి. అయితే ఆ యోగాలను ప్రభావితం చేసే పరిస్థితులు లేకపోతే యోగాలు నిర్వీర్యమైపోతాయి. ఈ విశేషం శుభయోగానికీ ఉన్నది, దుర్యోగానికీ ఉన్నది. ఎందుకంటే పీఠిక మీద కనిపించే ఎన్నో (అవ)యోగాలు అనుభవానికి రాకుండా జీవితానికి విరామం ఏర్పడుతుంది. అటువంటప్పుడు వాటిని ప్రస్తావించడం అనవసరం. ఫలితాంశములకు కావల్సిన విషయాలను సమన్వయం చేసుకుంటూ, యోగాలను, అవయోగాలను, యోగభంగాలను బేరీజు వేసుకుంటూ ఫలితాన్నినిర్ధారించాలి. ఈ విశేషాంశములన్నీ దశావిధానము ననుసరించి ద్యోతకమవుతాయి. అందుకే జైమినీ విధానములో దశా పద్ధతి విస్తారము మరియు విపులీకృతమయిన్నది. అందులో భాగంగా గురుపరంపరలో ప్రవచితమయిన “**పదనాథాంశ దశావిధానము**” ఫలితాన్వేషణకు అనుకూలమైనది కావడం వలన ఈ దశా పద్ధతి ననుసరించి స్త్రీ పురుష జాతకాలలో వివాహ కాలము ఎప్పుడు అనేది పరిశీలిద్దాం.

**సూత్రము 1:** నవాంశమునందు

అ) దారాకారకుడు స్థితరాశి మరియు తద్రాశి నుండి ద్వితీయము, సప్తమము

ఆ) ఉపపదాధిపతి స్థితరాశి మరియు తద్రాశి నుండి ద్వితీయము, సప్తమము

ఇ) దారాధిపతి స్థితరాశి మరియు తద్రాశి నుండి ద్వితీయము, సప్తమముల రాశి దశలలో సాధారణముగా వివాహయోగము కలుగును.

అయితే,

| | | |
|---|---|---|
| ఈ) | దారాకారకుడు<br>ఉపపదాధిపతి<br>దారాధిపతి | ఉఛ్ఛ, నీచ నొందినా లేదా వక్రించిన ఆయా గ్రహ ఉభయాదిపత్య రాశుల దశలను, మరియు స్థితరాశి యొక్క ద్వితీయాధిపత్యమును కూడా అవసరమైన మేర పరిగణలోనికి తీసుకోవాలి |
| ఉ) | దారాకారకుడు<br>ఉపపదాధిపతి<br>దారాధిపతి | వక్రించినట్లయితే తద్రాశి నుండి వెనుక రాశి దశను కూడా అవసరమైతే పరిగణలోనికి తీసుకోవాలి |

**సూత్రము 2:** వివాహ సూచిత రాశి దశ - దారాకారకస్థిత రాశికి గానీ, ఆరూడాధిపతి స్థితరాశికి గానీ, తదధిపతులకు గానీ కేంద్ర, కోణ స్థానముల స్థితి కలిగి ఉంటుంది.

**సూత్రము 3:** వివాహ సూచిత రాశి దశకు – అంతర్దశ, అంతర్దశ రాశికి – విదశ,

ద్విద్వాదశములు

షష్ఠాష్టకములు

పంచమ నవమములు లేదా

రాశి నవాంశముల యందలి లగ్న సప్తములు, తదధిపతులు మరియు ఆరూఢాధిపతి సంబంధముల వివాహయోగము కలుగుటకు ముఖ్యముగా అనుకూలము.

**సూత్రము 4:** **గోచారము నందు-** శనికి - ఉపపదం, ఉపపదాధిపతి సంబంధము, గురువునకు ఆరూఢలగ్నము, సప్తమము, తదధిపతుల సంబంధము,

లగ్న సప్తమములకు లేదా తదధిపతులకు కుజ గ్రహ సంబంధము దృగ్యోగాదిగా కలిగి ఉంటారు. ఈ అనుగూలత వలన మాత్రమే వివాహ క్రతువు అనుభవము లోకి వస్తుంది.

**సూత్రము 5:** ముఖ్యంగా పధనాధాంశ దశా పద్దతి జీవిత భాగస్వామి జన్మరాశి / నక్షత్రమును స్పష్టం చేయడం ద్వారా వివాహకాల యోగమును నిర్ధారిస్తుంది. దారాకారకుడు, ఉపపదం, దారాపదం, ఆరూఢపదం లేదా తదదిపతుల స్థిత రాశుల సంబంధముగా జీవిత భాగస్వామి జన్మ నక్షత్రం /జన్మ రాశి స్పష్టమౌతుంది.

దీనిని సరిచూసుకుని నిర్ధారించుకొనుటకు లగ్నస్ఫుట భాగలకు 180° కలుపగా వచ్చు సప్తమస్ఫుట భాగల నక్షత్ర అధిపతిగా గల గ్రహ సంబంధముతో గానీ, సప్తమాధిపతి యొక్క గ్రహముల యొక్క నక్షత్ర గానీ లేదా తదధిపతి స్థిత రాశులయందు గానీ, జీవిత భాగస్వామి జన్మ నక్షత్రము / జన్మరాశి అవుతుంది. సప్తమ స్ఫుట భాగాలూ మరియు సప్తమాదిపతి రీత్యా ఆయా రాశులను గుర్తించాలి. అందు దారపదం, ఉపపదం, ఆరూఢపదం రాశి లో, తధదిపతుల సబంధం నవాంశ లో ఏ రాశి కి సమంధించినవో గ్రహించి నిర్ణయించాలి.

**ఉదాహరణము 1: 28-9-1987, 21:59 గంటలు, సికిందరాబాదు**

| | | | |
|---|---|---|---|
| రా | (గు) | ల | |
| | రాశి | | |
| | | | కు |
| | శ చం | బు | ర శు కే |

| | | | |
|---|---|---|---|
| కే | ర(గు) | | ల |
| | నవాంశము | | శు |
| | | | |
| చం కు | బు | | రా |

| | | | |
|---|---|---|---|
| $A_3$ | | DP | |
| $A_2$ | ఆరూఢము | | |
| $A_1$ | | | $A_7$ $A_8$ $A_6$ |
| | $A_5$ | UP $A_4$ | $A_9$ |

| | | | |
|---|---|---|---|
| బు శు | కు | | |
| ర కే | ముహూర్తము | | |
| | 12/3/17, 23.22 | | చం రా |
| శ | ల | | గు |

దారాకారకుడు – గురువు (వ)  దారాపదం - వృషభము  ఉపపదం – తుల

ఆరూఢలగ్నము - మకరము

ఆరూఢలగ్నము మకరము అగుట వలన మకరాధిపతి శని నవాంశము నందు మకరస్థితి వలన మకరరాశి మొదలుగా పధనాధాంశదశ ప్రారంభమవుతుంది.

1987- 09- 28

12- 00- 00–మకరం

1999- 09- 28

12- 00- 00- ధనస్సు

తులారాశి దశ మరియు తుల అంతర్దశ యందు వివాహము జరిగినది.

2004- 09- 28

12- 00- 00- వృశ్చికం

2016- 09- 28

12- 00- 00- తుల

2028- 09- 28

2016- 09- 28

10- 00- తుల

2017- 07- 28

**సూత్రము 1:** నవాంశము నందు

దారాకారకుడు - గురువు (వ)- మేషం- వృషభం- తుల

ఉపపదాధిపతి – శుక్ర- కటకం- సింహం- మకరం

దారాధిపతి - శుక్ర- కటకం- సింహం- మకరం

లలో దారాకారక స్థితి రాశి నుండి సప్తమ రాశి దశ అయిన తులరాశి దశ యందు వివాహము జరిగినది.

**సూత్రము 2:** వివాహసూచిత తులారాశి దశ – దారాకారక స్థితి రాశి నుండి సప్తమరాశి యగుట వలన అనుకూల రాశి స్థితి.

**సూత్రము 3:** రాశి దశ మరియు అంతర్దశలకు లగ్న, సప్తముల సంబంధమున్నది. మరియు రాశి దశకు – అంతర్దశ అనుకూలమయి ఉన్నది.

**సూత్రము 4:** గోచార శని ఉపపదాధిపతి శుక్రుని వీక్షించుట,

గోచార గురువు లగ్నాధిపతి యున్న రాశియందుడుట,

గోచార గురువు, కుజుడు లగ్నసప్తమాధిపతుల సంబంధము కలిగి యుండుట గమనించవొచ్చు.

**సూత్రము 5:** జీవితభాగస్వామి జన్మరాశి ఉపపదాధిపతి స్థిత సంబంధము మరియు ఆరూఢాధిపతి సంబంధమైయున్నది.

లగ్న స్ఫుట భాగాలు 47.05° కాగా సప్తమము 227.05° అవుతుంది.ఇది జ్యేష్ఠ నక్షత్ర మొదటి పాదం,తదధిపతి బుధుడు మరియు సప్తమాధిపతి కుజుడు అవుటవలన బుధ, కుజుల సంబంధంగా జీవితభాగస్వామి అవుతారు. బుధ సంబంధ నక్షత్రముకల కర్కాటక రాశి వీరి భార్య జన్మ రాశి అయినది. ఉపపదాధిపతి కర్కాటకము నందు స్థితుడగుట గమనించాలి. ఆరూఢాధిపతి మకరం మరియు శని మకర స్థితి, శని స్వంత నక్షత్రమైన పుష్యమి వారి జన్మ నక్షత్రం అయినది.

ఉదాహరణము 2: **5-3-1978, 14:25 గంటలు, మచిలీపట్నం (పురుష)**

| | | | |
|---|---|---|---|
| ర కే | | | ల గు కు |
| బు | రాశి | | |
| చం | | | (శ) |
| | | | రా |

| | | | |
|---|---|---|---|
| | ర (శు) రా | | ల కు |
| | నవాంశము | | శు |
| చం | | | |
| | | గు కే | |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | | DP | |
| $A_9$ | ఆరూఢము | | $A_2$ $A_4$ |
| $A_6$ | | | $A_3$ $A_{11}$ |
| DP | | $A_4$ | $A_{10}$ UP |

| | | | |
|---|---|---|---|
| ల | కు | | (బు) |
| చం రా | ముహూర్తము 4/7/07, 23.20 | | శ శు |
| | | | కే |
| | (గు) | | |

దారాకారకుడు - చంద్రుడు   దారాపదం – ధనస్సు   ఉపపదం – కన్య

ఆరూఢలగ్నము - తుల

ఆరూఢలగ్నము తుల అధిపతి శుక్రుడు నవాంశము నందు కర్కాటక స్థితి. కటకము నుండి పధనాధాంశదశ ప్రారంభమవుతుంది.

| | |
|---|---|
| 1978- 03- 05 | 2011- 03- 05 |
| 10- 00- 00- కటకం | వివాహము వృషభరాశి దశ – మిథున/మకర |
| 12- 00- 00- మిథునం | సూత్రము 1: |
| 2003- 03- 05 | దారాకారకుడు - చంద్ర- మకర- కుంభ- కటక |
| 11- 00- 00- వృషభం | ఉపపదాధిపతి – బుధ- వృషభం- మిథునం- వృశ్చికం |

దారాధిపతి - గురువు- తుల- వృశ్చికం- మేషం లలో దారాకారక స్థిత వృషభరాశి దశ వివాహము జరిగినది.

**సూత్రము 2:** దారాకారక స్థితి నుండి రాశి దశ కోణస్థానం గాను, అధిపతి కేంద్రస్థానం గాను అనుకూల రాశి గతులైనారు.

**సూత్రము 3:** రాశి దశకు – అంతర్దశ ద్విద్వాదశము మరియు లగ్న, సప్తమముల సంబంధముతో అనుకూలమునందున్నది.

**సూత్రము 4:** గోచార శని ఉపపదాధిపతిని వీక్షించుట,
గురువు ఆరూఢాధిపతిని వీక్షించుట,
గోచార కుజుడు లగ్న సప్తమములలో సంబంధము కలిగి ఉండుట గమనించవొచ్చు.

**సూత్రము 5:** జీవిత భాగస్వామి జన్మ రాశి ఉపపదం జన్మనక్షత్రం దారాకారక సంబంధము అయినది. లగ్న స్ఫుటం 88.27° కాగా సప్తమం 268.27° గా ఉత్తరాషాఢ 1వ పాదమందు ఉండుట వలన రవి గ్రహ సంబంధం సప్తమాధిపతి గురువు సంబంధంగా జీవితభాగస్వామి జన్మ నక్షత్రం/జన్మ రాశి ఉండాలి. రవి నక్షత్ర స్థిత రాశి అయిన వృషభ రాశి జన్మ రాశి అయినది. దారాకారక సంబంధం ఒక్కటే సరిపోవడం వలన చంద్ర నక్షత్రం అయిన రోహిణి జన్మ నక్షత్రం అయినది.

<u>ఉదాహరణము 3: **6-3-1968, 02:32 గంటలు, హైదరాబాదు (పురుష)**</u>

| | | | |
|---|---|---|---|
| శ కు రా | | చం | |
| ర | రాశి | | |
| బు శు | | | (గు) |
| ల | | | కే |

| | | | |
|---|---|---|---|
| | ర | (గు) | |
| చం రా | నవాంశము | | |
| | | | కే బు శ |
| శు కు | | | |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | $A_1$ $A_3$ $A_{11}$ | $A_2$ $A_{10}$ UP | |
| $A_5$ | ఆరూఢము | | |
| $A_4$ | | | DP $A_9$ $A_6$ |
| | | | |

| | | | |
|---|---|---|---|
| గు | ర బు శ | | ల శు |
| | ముహూర్తము 9/5/99 | | రా |
| చం కే | | | కే |
| | | (శు) | |

దారాకారకుడు - చంద్రుడు     దారాపదం – సింహం     ఉపపదం – వృషభం

ఆరూఢలగ్నము – మేషము; అధిపతి కుజుడు ధనస్సు యందుడుట వలన ధనస్సు రాశి మొదలుగా పధనాధాంశదశ ప్రారంభమవుతుంది.

1968-03-06

06-00-00-ధనస్సు

09-00-00-మేషం

12-00-00-సింహం

1995-03-06

02-00-00-మకరం

1997-03-06

10-00-00-వృషభం

2007-03-06

వివాహము వృషభరాశి దశ – మిధున/మకర

సూత్రము 1:

దారాకారకుడు - చంద్ర-మకర-కుంభ-కటక

ఉపపదాధిపతి – బుధ-వృషభం-మిధునం-వృశ్చికం

దారాధిపతి - గురువు-తుల-వృశ్చికం-మేషం

లలో దారాకారక స్థిత వృషభరాశి దశ వివాహము జరిగినది.

**సూత్రము 2:** వివాహ సూచిత రాశి దశ దారాకారక స్థితి నుండి అనుకూలమునందు స్థితి

**సూత్రము 3:** రాశి దశ – అంతర్దశలయిన వృషభ-కటకముల అధిపతుల సమ-సప్తక స్తితి మరియు నవాంశ లగ్న సంబంధమున్నది

**సూత్రము 4:** గోచారము నందు శని సంచారము ఉపపదాధిపతిని వీక్షించుట,

గురువు సంచారము సప్తమమును వీక్షించుట,

కుజునకు లగ్న సప్తమాలాలో సప్తమాధిపతి సంబంధము,

గురు-బుధులు (రాశి), చంద్ర-శనులు (నవాంశ) లకు గురు శనుల సంబంధమును గమనించవొచ్చు.

**సూత్రము 5:** లగ్నస్ఫుటము 255.04° కాగా సప్తమము 75.04° అయినవి. ఆరుద్ర-3వ పాదం అనగా రాహు గ్రహ సంబంధం మరియు అధిపతి బుధ గ్రహ సంబంధముగా కావాలి. జీవిత భాగస్వామి జన్మ నక్షత్రం శతభిషం మరియు జన్మ రాశి కుంభంగా తెలియడం వలన దారాకారక సంబంధము జన్మ రాశికి గమనించవొచ్చు.

ఉదాహరణము 4: **16-8-1966, 09:09 గంటలు, సిద్దిపేట (స్త్రీ)**

| | | | |
|---|---|---|---|
| శ | రా | | గు కు |
| | రాశి | | ర చం బు శు |
| | | | |
| | | | ల |

| | | | |
|---|---|---|---|
| ర | ల | కే | గు కు |
| చం | నవాంశము | | |
| | | | (శ) శు |
| | రా | బు | |

| | | | |
|---|---|---|---|
| | $A_2$ $A_6$ | $A_4$ $A_5$ | $A_{12}$ |
| $A_5$ | ఆరూఢము | | $A_{11}$ |
| $A_4$ | | | $A_8$ $A_{10}$ |
| | | | $A_7$ $A_1$ |

| | | | |
|---|---|---|---|
| | చం | | |
| ల | ముహూర్తము 18/12/06, 11.30 | | గు రా |
| చం గు | | | |
| | ర శ బు శు | కు కే | |

దారాకారకుడు – శని (వ) దారాపదం – కన్య ఉపపదం – మిథునం

ఆరూఢలగ్నము – వృషభము; తదధిపతి శుక్రుడు నవాంశము నందు సింహ స్థితి వలన సింహ రాశి మొదలుగా పధనాధాంశదశ ప్రారంభమవుతుంది.

| | |
|---|---|
| 1966- 08- 16 | వివాహము: వృశ్చిక రాశి – మిథున రాశి |
| 08- 00- 00- సింహం | సూత్రము 1: |
| 06- 00- 00- మకరం | దారాకారకుడు – శని (వ)- సింహం- కన్య- కుంభం |
| 1980- 08- 16 | ఉపపదాధిపతి – బుధుడు- తుల- వృశ్చికం- మేషం |
| 08- 00- 00- మిథునం | దారాధిపతి - బుధుడు- తుల- వృశ్చికం- మేషం |
| 1985- 08- 16 | లలో వృశ్చిక రాశి దశ వివాహము జరిగినది. |
| 06- 00- 00- వృశ్చికం | |
| 1991- 08- 16 | |

సూత్రము 2: దారాకారక రాశి స్థితి నుండి వృశ్చిక రాశి కేంద్ర స్థానముగా నున్నది.

సూత్రము 3: రాశికి అంతర్దశ షష్టాక స్థితి మరియు లగ్న సప్తమ సంబంధములు నిరూపితమయినవి.

సూత్రము 4: గోచారము నందు శనికి ఉపపద సంబంధము,
గురువుకు సప్తమ సంబంధము,
కుజునకు లగ్న సంబంధము గమనించవొచ్చు.

సూత్రము 5: లగ్న స్ఫుటము 163.58° కు 180° కలుపగా 343.58° వచ్చినది.

ఉ.భాద్రా-4 అధిపతి గురువు కాబట్టి భర్త జన్మరాశి/జన్మనక్షత్రం శని మరియు గురు సంబంధముతో ఉండాలి. ఇచ్చట శనికి దారాకారక సంబంధముతో మీన రాసి స్థితి. జీవితభాగస్వామి జన్మ రాశి మీనం మరియు జన్మ నక్షత్రం ఉత్తరాభాద్ర గా గమనించవొచ్చు.

<u>ఉదాహరణము 5: **20-8-1970, 07:17 గంటలు, మంగళగిరి (స్త్రీ)**</u>

| | | | |
|---|---|---|---|
| చం | శ | | |
| రా | రాశి | | కు |
| | | | ల ర కే బు |
| | | గు | శు |

| | | | |
|---|---|---|---|
| కు | ర | | కే శు |
| చం | నవాంశము | | |
| | | | |
| శ రా బు | చం గు | ల | |

| | | | |
|---|---|---|---|
| $A_4$ | | $A_8$ | $A_7$ |
| | ఆరూఢము | | $A_8$ $A_6$ |
| $A_{10}$ | | | $A_2$ $A_3$ $A_5$ |
| | UP | $A_9$ $A_{11}$ | |

| | | | |
|---|---|---|---|
| శు కే | ల | | |
| శ కు | ముహూర్తము | | గు రా |
| ర బు | 11/02/96, 10.29 | | |
| గు | | చం | రా |

దారాకారకుడు – రవి దారాపదం – మిథునం ఉపపదం – వృశ్చికం

ఆరూఢలగ్నము – సింహం; తదధిపతి రవి నవాంశము నందు మేషం స్థితి వలన మేష రాశి దశలో పధనాధాంశదశ ప్రారంభమవుతుంది.

| | |
|---|---|
| 1970-08-20 | వివాహము: మిథున రాశి – తుల రాశి |
| 12-00-00-మేషం | సూత్రము 1: |
| 12-00-00-వృషభం | దారాకారకుడు – రవి-మేషం-వృషభం-తుల |
| 1994-08-20 | ఉపపదాధిపతి – బుధుడు-మీనం-మేషం-కన్య |
| 10-00-00-మిథునం | దారాధిపతి - బుధుడు-కుంభం-కటకం-మకరం |
| 2004-08-20 | దారాధిపతి దశలో వివాహము జరిగినది. |

సూత్రము 2: దారాకారక రాశి స్థితికి రాశి మూడవ ఇంట, తదధిపతి తొమ్మిదవ ఇంట స్థితుడైనారు – అధిపతి బుధుడు కోణ స్థితి అనుకూలము.

సూత్రము 3: రాశికి అంతర్దశ లగ్న సప్తమ సంబంధము తదధిపతి పరస్పర దృష్టి గమనించదగినది.

సూత్రము 4: గోచారము నందు శనికి ఉపపద సంబంధము,

గురువుకు లగ్నాధిపతి సంబంధము,

కుజునకు సప్తమ సంబంధము గమనించవచ్చు.

సూత్రము 5: లగ్న స్ఫుటము 141.39° కు 180° కలుపగా 321.39° వచ్చినది.

పూ.భాద్రా-1 గురువు నక్షత్రము, అధిపతి శని సంబంధము జీవిత భాగస్వామి కావాలి. గురు రాశులు కానీ, గురు నక్షత్రములు కానీ, శని రాశులు కానీ, శని నక్షత్రములు కానీ కావాలి. జాతకుని జన్మ రాసి మకరం అధిపతి శని అయినాడు.

## ఉదాహరణము 6: 17-9-1979, 14:52 గంటలు, హైదరాబాదు (స్త్రీ)

| | | | |
|---|---|---|---|
| | | | |
| కే | రాశి | | చం కు |
| ల | | | గు ర రా శ |
| | | | బు శు |

| | | | |
|---|---|---|---|
| | గు | | |
| శు | నవాంశము | | కు రా |
| ల బు కే | | | |
| ర | చం శ | | |

| | | | |
|---|---|---|---|
| $AL_1$ $A_{11}$ | | | |
| $A_2$ | ఆరూఢము | | $A_7$ UP |
| $A_3$ $A_5$ | | | $A_8$ $A_{10}$ |
| $A_6$ | | $A_4$ | |

| | | | |
|---|---|---|---|
| | | | (శ) చం |
| ర బు | ముహూర్తము | | |
| శు | 18/05/05, 20.49 | | |
| కు | | కే | ల (గు) |

దారాకారకుడు – కుజుడు దారాపదం – కటకం ఉపపదం – కటకం

ఆరూఢలగ్నము – మీనం; తదధిపతి గురువు నవాంశము నందు మేషం స్థితి వలన మేష రాశి మొదలుగా గ్రహించడమైనది.

1979- 09- 17

04- 00- 00- మేషం

04- 00- 00- వృషభం

08- 00- 00- మిథునం

09- 00- 00- కటకం

2004- 09- 17

05- 00- 00- సింహం

2009- 09- 17

వివాహము: సింహ రాశి – మకర రాశి

సూత్రము 1 దారాకారకుడుకుజుడు కటకం- సింహంమకరం

ఉపపదాధిపతి – చంద్రుడు- కటకం- సింహం- మకరం

దారాధిపతి - చంద్రుడు- కటకం- సింహం- మకరం

లలో సింహరాశి దశలో వివాహము జరిగినది.

సూత్రము 2: ఆరూఢాధిపతి స్థితి నుండి సింహరాశి కోణస్థితి, తదధిపతి నవమస్థితిగా అనుకూల రాశి గతుడయినాడు

సూత్రము 3: రాశి దశకు అంతర్దశ షష్ట-అష్టక స్థితి వలను, లగ్న సప్తమములలో సంబంధము నిరూపితమయినది.

సూత్రము 4: గోచారము నందు శనికి ఉపపద సంబంధము,
గురువుకు ఆరూఢలగ్న సంబంధము,
కుజునకు లగ్న సప్తమ సంబంధము గమనించవొచ్చు.

సూత్రము 5: దారాపద, ఉపపద, దారాకారక స్థితి సంబంధమున జీవిత భాగస్వామి జన్మరాశి/జన్మనక్షత్రం అయినది. లగ్న స్ఫుటము 272.48° కాగా, సప్తమము 92.48° స్ఫుట భాగలు, పునర్వసు-4 స్థితి గురుగ్రహ సంబంధము, సప్తమాధిపతిగా చంద్ర గ్రహ సంబంధములలో జీవిత భాగస్వామి / జన్మనక్షత్రము కావాలి. వీరి జీవిత భాగస్వామి మూలా నక్షత్ర జననము ధనస్సు రాశి. సప్తమ స్ఫుట గ్రహాధిపత్యము స్పష్టమగుచున్నది. కారకత్వాలలో చంద్రునకు కేతు గ్రహ ఆధిపత్యమును కూడా అనుసరించి మూలా నక్షత్రము జన్మ నక్షత్రముగా సరిపోవుచున్నది.

ఉదాహరణము 7: **14-2-1962, 10:24 గంటలు, చీరాల (పురుష)**

| | | | |
|---|---|---|---|
| | ల | | చం |
| శు ర | రాశి | | రా |
| గు (కు)(బు) కే శ | | | |
| | | | |

| | | | |
|---|---|---|---|
| | శ | (కు)(బు) | ల |
| రా | నవాంశము | | |
| | | | కే |
| | శు | చం ర | గు |

| | | | |
|---|---|---|---|
| $A_8$ | | $A_4$ | $A_6$ $A_7$ |
| $A_9$ | ఆరూఢము | | |
| $A_{10}$ UP | | | $A_3$ $A_5$ |
| $A_{11}$ | $A_2$ | $AL_1$ | |

| | | | |
|---|---|---|---|
| గు రా | ర శు | బు | కు |
| | మొదటి వివాహం | | |
| శు | 14/05/87, 23.35 | | |
| కు | (శ) చం | | కే |

| | | | |
|---|---|---|---|
| | ల గు | కు శు కే | ర బు |
| | రెండవ భాగం | | |
| | 18/06/11, 03.30 | | |
| చం | రా | | శ |

దారాకారకుడు – రవి దారాపదం – మిథునం ఉపపదం – మకరం

ఆరూఢలగ్నము – తుల; తదధిపతి శుక్రుడు నవాంశము నందు వృశ్చికము నందుడుట వలన పధనాధాంశ దశ వృశ్చిక రాశి మొదలుగా గ్రహించడమైనది.

1962- 02- 14

10- 00- 00- వృశ్చికం

12- 00- 00- మిథునం

10- 00- 00- మకరం

---

మొదటి వివాహము:

మకర రాశి – తుల రాశి

రెండవ వివాహము

వృషభం – కటకం

జాతకము లో ఉపపదం దృష్ట్యా ద్వికళత్ర యోగము స్పష్టమవుచున్నది.

1994- 02- 14

03- 00- 00- సింహం

10- 00- 00- మీనం

---

2007- 02- 14

02- 00- 00- తుల

---

2009- 02- 14

10- 00- 00- వృషభం

---

2019- 02- 14

సూత్రము 1:

దారాకారకుడు – రవి- తుల- వృశ్చికం- మేషం

ఉపపదాధిపతి – శని- మేషం- వృషభం- తుల

దారాధిపతి – బుధుడు(వ)- వృషభం- మిథునం- వృశ్చికం

ఉపపదధిపతి నీచ వలన శని యొక్క ఆధిపత్య రాశులను గ్రహించడమయినది.

సూత్రము 2: దారాకారక స్థితికి మకర రాశి అనుకూలమగుట గమనించదగినది. కానీ, రాశ్యాధిపతి నీచ, సప్తమము నందు నీచ గ్రహము మరియు చంద్రస్థిత అనివార్య దోషము వలన ద్వితీయ వివాహమునకు దారి తీసినది.

వృషభరాశి దశ – ఆరూఢాధిపతికి అనుకూల రాశి గతుడగుట వలన వివాహ సూచిత రాశి సూచించిన గ్రహదశగా సూత్రము 1 ద్వారా గ్రహించబడుట వలన ద్విదీయ వివాహము జరిగినది.

సూత్రము 3: మకరరాశి దశకు – తుల అంతర్దశ, తదధిపతుల షష్టాష్టక స్థితి, వృషభ రాశి దశకు – కటకం అంతర్థశ – తదధిపతుల ద్విద్వాదశ స్థితి గమనించదగినది. లగ్న సప్తమములు - కుజ శుక్రులు, మిథున ధనస్సులకు గురు దృష్టి రెండవ వివాహ సమయములో బలమైనది.

సూత్రము 4: గోచారములో శనికి ఉపపదాధిపతి సంబంధము,

గురువుకి ఆరూఢలగ్న సంబంధము,

కుజుడుకి లగ్న సప్తమాలతో దృశ్యోగాది సంబంధము కలిగి ఉండుట గమనించవొచ్చు.

సూత్రము 5: దారాకారక సంబంధముగా భార్య జన్మరాశి స్పష్టమగుచున్నది (మకరరాశి) లగ్నము మేషము నందు 9.28° కాగా 180° కలిపిన 189.28° సప్తమ భావస్ఫుటమగును. స్వాతి నక్షత్రము 1 వ పాదమందున్నది. అనగా రాహు సంబంధము. సప్తమాధిపతి శుక్రుడు అగుట శుక్ర సంబంధముగా జీవితభాగస్వామి తెలియాలి. జాతకురాలి జన్మ నక్షత్రం ఉత్తరాషాఢ-1 రాహువు కు రవి సంబంధమును, శుక్ర సంబంధమున్న రాశి పూర్వాషాఢ ఉన్న రాశి వలన శుక్ర సంబంధము స్పష్టమగుచున్నది. దారాకారక స్థితి భార్య జన్మరాశిని స్పష్టము చేయుచున్నది.

**మరికొన్ని ఉదాహరణ జాతకములు:**

| క్రమ సంఖ్య | జనన వివరము | వివాహము తేదీ | నవాంశము నందు | | | పదనాధాంశ దశ వివరము |
|---|---|---|---|---|---|---|
| | | | ధారాకారకుడు | ఉపపదాధిపతి | ధారాధిపతి | |
| 8 | 13-1-1949, 20.44, హైదరాబాదు, పురుష | 09-05-1977, 6.30 | శుక్రుడు వృషభం- మిథునం- వృశ్చికం | శుక్రుడు వృషభం- మిథునం- వృశ్చికం | శుక్రుడు వృషభం- మిథునం- వృశ్చికం | మిథునం – వృశ్చికం |
| 9 | 16-09-1990, 12.45, ఏలూరు, స్త్రీ | 28-6-2010, 2.47 | గురువు తుల- వృశ్చికం- మేషం | శుక్రుడు కన్య- తుల- మీనం | శుక్రుడు కన్య- తుల- మీనం | మీనం/సింహం |
| 10 | 30-04-1963, 7.38, మచిలీపట్నం, పురుష | 1-12-1991 | శుక్రుడు వృషభం- మిథునం- వృశ్చికం | కుజుడు మకరం- కుంభం- కటకం | కుజుడు మకరం- కుంభం- కటకం | కటకం/మిథునం |
| 11 | 31-08-1975, 10.20, బాపట్ల, స్త్రీ | 18-11-2004 | గురువు(వ) మేషం- వృషభం- తుల | రవి కటకం- సింహం- మకరం | బుధుడు కుంభం- మీనం- సింహం | కటకం/కన్య |
| 12 | 01-04-4974, 22.32, హైదరాబాదు, పురుష | 23-4-2004 | శుక్రుడు తుల- వృశ్చికం- మేషం | బుధుడు మేషం- వృషభం- తుల | కుజుడు సింహం- కన్య- మకరం | కన్య/మేషం |
| 13 | 30-8-1987, 3.30, గుంటూరు, స్త్రీ | 27-10-2004, 22.40 | బుధుడు మకరం- కుంభం- కటకం | బుధుడు మకరం- కుంభం- కటకం | శుక్రుడు మిధునం- కటకం- ధనస్సు | మిథునం/ధనస్సు |
| 14 | 12-4-1976, 22.40, గుంటూరు, పురుష | 27-10-2004, 22.40 | శని కటకం- సింహం- మకరం | కుజుడు మీనం- మేషం- కన్య | శని కటకం- సింహం- మకరం | మీనం/తుల |
| 15 | 18-2-1967, 22.01, మచిలీపట్నం, స్త్రీ | 15-2-1995 | గురువు కటకం- సింహం- మకరం | శుక్రుడు మిథునం- కటకం- ధనస్సు | కుజుడు ధనస్సు- మకరం- మిథునం | మిథునం/సింహం |
| 16 | 10-9-1956, 12.35, రాజమండ్రి, పురుష | 20-7-1979 | శని సింహం- కన్య- కుంభం | బుధుడు మిథునం- కటకం- ధనస్సు | బుధుడు మిథునం- కటకం- ధనస్సు | సింహం/కటకం |
| 17 | 2-12-1962, 1.45, సికింద్రాబాదు, పురుష | 17-11-1997 | చంద్రుడు మీనం- మేషం- కన్య | శుక్రుడు మీనం- మేషం- కన్య | శని మేషం- వృషభం- తుల | కన్య/మకరం |
| 18 | 4-6-1989, 10.54, విజయవాడ, పురుష | 30-4-2015 | బుధుడు(వ) కుంభం- మీనం- సింహం | కుజుడు మిథునం- కటకం- ధనస్సు | శుక్రుడు వృశ్చికం- ధనస్సు- వృషభం | సింహం/వృశ్చికం |
| 19 | 27-9-1967, 17.30, నెల్లూరు, స్త్రీ | 8-7-1992 | గురువు | చంద్ర కుంభం- మీనం- సింహం | కుజుడు ధనస్సు- మకరం- మిథునం | మీనం/మీనం |
| | | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 20 | 28-7-1942,18.11, మచిలీపట్నం, పురుష | 22-5-1966 | కుజుడు సింహం- కన్య- కుంభం | రవి తుల- వృశ్చికం- మేషం | చంద్రుడు కటకం- సింహం- మకరం | వృశ్చికం/కన్య |
| 21 | 22-1-1978, 23.30, బాపట్ల, స్త్రీ | 8-12-2007 | గురువు తుల- వృశ్చికం- మేషం | గురువు తుల- వృశ్చికం- మేషం | బుధుడు కన్య- తుల- మీనం | తుల/కన్య |
| 22 | 30-8-1960,18.30, గుంటూరు, పురుష | 31-1-1985 | శుక్రుడు మకరం- కుంభం- కటకం | కుజుడు సింహం- కన్య- కుంభం | రవి కటకం- సింహం- మకరం | మకరం/కుంభం |
| 23 | 19-3-1965, 4.00, మచిలీపట్నం, స్త్రీ | 23-11-1991 | రవి సింహం- కన్య- కుంభం | గురువు ధనస్సు- మకరం- మిథునం | కుజుడు తుల- వృశ్చికం- మేషం | సింహం/మేషం |
| 24 | 2-9-1961,13.40, చీరాల, పురష | 23-11-1997 | బుధుడు మకరం- కుంభం- మీనం | శుక్రుడు తుల- వృశ్చికం- మేషం | గురుడు కుంభం- మీనం- సింహం | కుంభం/కుంభం |
| 25 | 2-3-1982, 23.07, కైకలూరు, స్త్రీ | 4-7-2007, 23.20 | శుక్రుడు కుంభం- మీనం- సింహం | శని కన్య- తుల- ధనస్సు | కుజుడు సింహం- కన్య- కుంభం | కన్య/మేషం |
| 26 | 18-5-1962, నెల్లూరు, పురుష | 18-5-1991 | రవి మకరం- కుంభం- కటకం | శని మిథునం- కటకం- ధనస్సు | శుక్రుడు కన్య- తుల- మీనం | కటకం/కన్య |
| 27 | 4-10-1976,19.25, విజయవాడ, స్త్రీ | 6-8-2006, 10.06 | బుధుడు మకరం- కుంభం- కటకం | బుధుడు మకరం- కుంభం- కటకం | శుక్రుడు మీనం- మేషం- కన్య | మకరం/కుంభం |
| 28 | 12-9-1981,11.55, వరంగల్లు, పురుష | 30-11-2012 | శుక్రుడు తుల- వృశ్చికం- మేషం | బుధుడు వృషభం- మిథునం- వృశ్చికం | గురుడు మిథునం- కటకం- ధనస్సు | కటకం/మేషంో |
| 29 | 11-4-1969,19.15, సిద్దిపేట, స్త్రీ | 3-4-1986, 10-45 | బుధుడు మేషం- వృషభం- తుల | చంద్రుడు కటకం- సింహం- మకరం | బుధుడు మేషం- వృషభం- తుల | కటకం/మేషం |
| 30 | 13-4-1980, 8.33, బాపట్ల, పురుష | 9-3-2013, 1.41 | చంద్రుడు కటకం- సింహం- మకరం | గురుడు(వ) వృషభం- మిథునం- వృశ్చికం | కుజుడు మేషం- వృషభం- తుల | కటకం/కన్య |
| 31 | 3-10-1964, 8.45, సిద్దిపేట, పురుష | 3-2-1984, 8.45 | గురువు మకరం- కుంభం- కటకం | బుధుడు కుంభం- మీనం- సింహం | శుక్రుడు మేషం- వృషభం- తుల | కటకం/మీనం |
| 32 | 30-3-1977, 3.14, బాపట్ల, పురుష | 7-2-2002, 2.30 | గురువు(వ) కుంభం- మీనం- సింహం | గురువు కుంభం- మీనం- సింహం | చంద్రుడు కన్య- తుల- మీనం | సింహం/కన్య |
| 33 | 7-3-1972, 10.42, కరీంనగరు, స్త్రీ | 16-3-1990, 8.30 | శుక్రుడు వృషభం- మిథునం- వృశ్చికం | బుధుడు కన్య- తుల- మీనం | బుధుడు కన్య- తుల- మీనం | వృషభం/కన్య |
| 34 | 14-12-1980, 16.25, నిజామాబాదు, పురుష | 9-7-2011, 10.30 | శుక్రుడు కటకం- సింహం- మకరం | కుజుడు తుల- వృశ్చికం- మేషం | శని వృషభం- మిథునం- వృశ్చికం | మేషం/ధనస్సు |
| 35 | 21-5-1974, 10.44, నిర్మలు, స్త్రీ | 1-4-1996, 19.30 | శుక్రుడు కుంభం- మీనం- సింహం | శని ధనస్సు- మకరం- మిథునం | కుజుడు వృషభం- మిథునం- వృశ్చికం | వృషభం/మేషం |
| 36 | 20-9-1980, 4.22, విజయవాడ, స్త్రీ | 25-8-2004, 1.40 | చంద్రుడు వృషభం- మిథునం- వృశ్చికం | కుజుడు మేషం- వృషభం- తుల | కుజుడు మేషం- వృషభం- తుల | మేషం/మీనం |
| 37 | 8-5-1976, 13.19, తెనాలి, స్త్రీ | 8-8-1998, 21.05 | కుజుడు కటకం- సింహం- మకరం | శుక్రుడు సింహం- కన్య- కుంభం | గురువు సింహం- కన్య- కుంభం | వృశ్చికం/సింహం (1ఈ) |
| 38 | 24-1-1990, 10.32, | 26-12-2009, | శుక్రుడు(వ) | గురువు(వ) | బుధుడు | వృశ్చికం/కటకం |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | హైదరాబాదు, స్త్రీ | 22.15 | మకరం- కుంభం- కటకం | ధనస్సు- మకరం- మిథునం | సింహం- కన్య- కుంభం | (1 ఉ) |
| 39 | 4-3-1975, 20.10, మచిలీపట్నం, పురుష | 6-12-2006, | బుధుడు<br>సింహం- కన్య- కుంభం | గురుడు<br>కన్య- తుల- మీనం | శుక్రుడు<br>వృశ్చికం- ధనస్సు- వృషభం | మీనం/మేషం |
| 40 | 6-5-1963, 4.45, నెల్లూరు, స్త్రీ | 13-12-1992, 7.15 | బుధుడు<br>కుంభం- మీనం- సింహం | గురుడు<br>తుల- వృశ్చికం- మేషం | రవి<br>తుల- వృశ్చికం- మేషం | తుల/వృషభం |
| 41 | 28-9-1984, 19.19, సూర్యాపేట, పురుష | 26-11-2016 | చంద్రుడు<br>కటకం- సింహం- మకరం | చంద్రుడు<br>కటకం- సింహం- మకరం | శుక్రుడు<br>తుల- వృశ్చికం- మేషం | సింహం/మేషం |
| 42 | 19-3-1983, 20.27, విజయవాడ, స్త్రీ | 4-2-2002 | చంద్రుడు<br>కుంభం- మీనం- సింహం | చంద్రుడు<br>కుంభం- మీనం- సింహం | శని<br>ధనస్సు- మకరం- మిథునం | ధనస్సు/కుంభం |
| 43 | 31-5-1975, 22.02, నల్గొండ, పురుష | 19-11-2011 | చంద్రుడు<br>తుల- వృశ్చికం- మేషం | బుధుడు(వ)<br>కన్య- తుల- మీనం | బుధుడు<br>కన్య- తుల- మీనం | మీనం/వృశ్చికం |
| 44 | 15-11-1974, 9.24. బాపట్ల, స్త్రీ | 7-3-1999 | శుక్రుడు<br>కటకం- సింహం- మకరం | కుజుడు<br>మీనం- మేషం- కన్య | శని(వ)<br>వృషభం- మిథునం- వృశ్చికం | కుంభం/మేష<br>(1 ఉ) |
| 45 | 4-9-1984, 8.54, హైదరాబాదు, పురుష | 4-6-2017, 9.22 | బుధుడు<br>వృషభం- మిథునం- వృశ్చికం | చంద్రుడు<br>మిథునం- కటకం- ధనస్సు | బుధుడు<br>వృషభం- మిథునం- వృశ్చికం | వృశ్చికం/కన్య |
| 46 | 13-9-1993, 1.00, హైదరాబాదు, స్త్రీ | 12-3-2017, 23.22 | శని(వ)<br>తుల- వృశ్చికం- మేషం | కుజుడు<br>సింహం- కన్య- కుంభం | బుధుడు<br>మేషం- కన్య- మీనం | వృషభం/మిథున<br>(1 ఈ) |
| 47 | 24-11-1988, 4.50, చీరాల, పురుష | 28-6-2010, 2.47 | బుధుడు<br>కటకం- సింహం- మకరం | చంద్రుడు<br>మేషం- వృషభం- తుల | శని<br>మిథునం- కటకం- ధనస్సు | వృషభం/కుంభం |
| 48 | 31-1-1989, 20.30, హైదరాబాదు, స్త్రీ | 2-12-2009 | శుక్రుడు<br>మకరం- కుంభం- కటకం | శుక్రుడు<br>మకరం- కుంభం- కటకం | శుక్రుడు<br>మకరం- కుంభం- కటకం | కటకం/కన్య |
| 49 | 17-11-1973, 4.59, నరసరావుపేట, పురుష | 24-3-1993 | రవి<br>కటకం- సింహం- మకరం | కుజుడు<br>మేషం- వృషభం- తుల | శుక్రుడు<br>ధనస్సు- మకరం- మిథునం | మకరం/వృశ్చికం |
| 50 | 27-11-1988, 3.30, నిజామాబాదు, స్త్రీ | 30-11-2012 | గురువు<br>కుంభం- మీనం- సింహం | శుక్రుడు<br>ధనస్సు- మకరం- మిథునం | శని<br>మిథునం- కటకం- ధనస్సు | కటకం/సింహం |

*******

# The greatest Indian Astrologers-1

## Sri Narendra Desai 1924-2001 [April]


**-Left side Sri C.S.Patel and right side Sri Narendra Desai.**

భారత దేశం గర్వించదగ్గ జ్యోతిష పండుతులలో ఒకరు **శ్రీ నరేంద్ర భాయ్ దేశాయ్** .వీరిని గూర్చి భారతదేశంలో కంటే అమెరికాలోనే చాలాపేరు-ప్రఖ్యాతి ఉన్నది. వీరి ప్రతిభగూర్చి రెండు ఉదాహరణలు ఇస్తాను.

**1-** వీరు కేవలం రాశి చక్రం మాత్రమే చూసేవారు.వీరు బొటన వ్రేలు చూసి జన్మ సమయం సెకెన్లతో సహా ఖచ్చితంగా చెప్పేవారు.

**2-**అమెరికాలో ఒకసారి , ఒక వ్యక్తి వచ్చి రాశిచక్రం ఇచ్చి ఫలితం చెప్పమంటే, అతనికి ఈ విధంగా చెప్పారు." నీవు బంగారం స్మగ్లింగ్ చేస్తున్నావు, ఒకసారి నీకు ఎడమకాలి మడమకు తుపాకి గాయం అయినది". ...............................

అమెరికన్ కౌన్సిల్ ఆఫ్ వేదిక్ అస్త్రాలజర్స్ ........సమావేశాలలో చాలా ఉపన్యాసాలు ఇచ్చారు, విదేశాలలో అనేకమందికి జ్యోతిష శిక్షణ ఇచ్చారు.

**Thumb** based birth time rectification – here one remembers the legend of all astrologers, unknown to Indians but known to Americans, the great late *Shri Narendra Desai*who has been unparelled till date. Those who came in contact with him were and are still in awe of him and his astrology; he had the ability to predict your birth time from your thumb within seconds of meeting you.

Unfortunately his knowledge has not been allowed to come out by vested interests.

Thumb impression is the best methods of birth time rectification. However, only 4 experts in India are known to know about it, one of the best among them was the Late Narendra Desai, a great legend in USA, but unknown in India. Another finest and practical method is rectification through tallying life events with dasha and gochar. Amongst the popular writers, *Shri K.N. Rao* has stressed upon it. Event based rectification systems are tricky, especially when dasha is used to verify the life-events, since dasha are open to diverse interpretation and variations.

[ Dennis M. Harness, Ph.D] says about Narendra Desai

[ An important question still remains to be answered: Is there any evidence of commentary on the outer planets from ancient Vedic culture? In **1994**, I had the good fortune of meeting the renowned Hindu astrologer and Vedic scholar from India named Narendra Desai. For many years until his death in April 2001, he taught workshops and gave private consultations throughout the United States. While sharing his knowledge at a Vedic Astrology conference in the Washington D.C. area in 1994, he began to speak about the importance of the outer planets. According to Mr. Desai, he saw an ancient **Vasistha Nadi** palm leaf in a museum in Madras, India, which predicted that three important grahas or planets would be discovered by the jyotishis of the Kali Yuga. The great seer Vasistha was the author of a number of hymns in the Rg Veda (dated 3000 BC) and was considered a great priest of the kings. According to the ancient palm leaf the names of the grahas or planets would be Prajapati, Varuna, and Yama. The palm leaf went on to reveal that the jyotishis of Kali Yuga would need to decipher the significance and meaning of these powerful grahas. It was refreshing to hear a traditional jyotishi from India speak with such an open mind toward the influence of the outer planets.

The late Narendra Desai also felt that Pluto was a higher octave of Mars, the ruler of Scorpio, in classical or Vedic astrology. After his recent death in April 2001, several of **Narendra Desai's** devoted students have continued to share some of his thoughts on the outer planets. One student recently wrote to me that **Narendra** would emphasize the importance of an outer planet making a close

aspect (conjunction, trine, opposition) to another planet. **For example**, he would give special emphasis to a natal aspect between Mercury and Uranus for indicating astrological skills. He also utilized the outer planets in his compatibility work and they were treated as somewhat challenging in nature. He also confirmed that for the spiritual understanding of the natal chart, the outer grahas or planets are very important. The type of spiritual practice or sadhana can be revealed in a Vedic consultation. For example, bhakti or devotional yoga indications traditionally associated with Sukra or the planet Venus may also be revealed through Neptune, a higher octave of Venus. A jnana or wisdom path may involve a powerful Uranus, a higher vibration of Mercury. A person with a prominent Pluto may want to explore meditation practices that involve Shiva, Kali or Yama worship. Thus, a specific sadhana may be reflected through the outer planets as well as other traditional indications in the Vedic chart.

In summary, a strong case can be made for the study of the outer planets in modern Vedic Astrology. The true spirit and philosophy of the Vedas was to keep an open mind to all forms of truth. The challenge of integrating this information into the Vedic system is the work of the neo-vedic astrologer of the new millennium. The research should be done with an open mind while still protecting the tenets of traditional Jyotish. As **the great seer Narendra Desai** stated to one of his students; Never mind what others say about the outer planets; they are there, we must use them!]

## ప్రతి జైమిని విద్యార్ధి జీవితకాలములో గుర్తుంచుకోవాల్సిన జైమిని జ్యోతిష సూత్రాలు

దారభాగ్య శూలస్థార్గళా నిధ్యాతు:{అధ్యాయం 1 పాదం 1 సూత్రం 5}
*Darabhagyasulasthargala nidhyatuh* {Adhyaya 1 Chapter 1 Sutra 5}

కామస్థా తు భూయసా పాపానాం {అధ్యాయం 1 పాదం 1 సూత్రం 6}
*Kamasthathu bhuyasa papanam* {Adhyaya 1 Chapter 1 Sutra 6}

# Quiz-1

## బహుమతి[1] 1116 ₹

ఈ కింది **జాతకం** పరిశీలించి 2**019 ఆంధ్ర రాష్ట్ర ఎన్నికలలో** –ముఖ్యమంత్రి యోగం ఉన్నదా? లేదా? – తెలుగులోగానీ ఇంగ్లీషులో గానీ వివరించవచ్చు.

గత సంఘటనలు , కొన్ని వివరములు 46 పేజీలో ఇవ్వబడినవి.

**Last Date; 31-December-2017**

**జగన్- DOB = 21-12-1972; TOB=1-27 A.M; POB=Pulivendula**

**YS R congress Party founded on 12- March-2011 ; 14.29; Idupulapaya.**

**నియమాలు-** ప్రాచీన సంప్రదాయరీత్యా రీత్యా **రాశి-నవాంశ-ఆరూఢం** , మూడూ పరిశీలించాలి. పరాశర విధానంలోని వింశోత్తరీ లేదా జైమిని విధానం లోని ఏ రాశిదశ అయినా గ్రహించవచ్చు.జైమినితో బాటు **నాడీ - K.P** పరిశీలించవచ్చు

**జైమిని పరిశీలన తప్పనిసరి.**

ముఖ్యంగా "జైమిని"విధానం పరిశీలించని ,కేవలం పరాశర విధాన విశ్లేషణలు పచురణకు స్వీకరించబడవు.అందరి విశ్లేషణలూ వారి ఛాయా చిత్రములతో అక్టోబర్ - సంచికలో వరుసగా ప్రచురించబడును. ఎన్ని పేజీలయినా వ్రాయవచ్చు.

తెలుగులో-గౌతమి –Font; Size-14; Paper size -A-4

In English-Times New Roman font; Size-12; Paper size -A-4

***Good luck***

---

[1] - **విజేతలు అధికమైనచో బహుమతి నగదు పంచబడును.లేదా బహుమతి మొత్తం పెంచబడును. ఈ విషయములో సంపాదకునిదే తుది నిర్ణయము.**

# Your technical *difficulties* solved

## *Selected* From **AM 1949** {68 Years back }

{ In the letters THE JAIMINI ASTROLOGICAL eMAGAZINE receives from the readers, many Interesting questions are put pertaining to astrological and scientific problems. Here are a few recent questions together with answers If some Similar doubts are puzzling }

you why not write us about them? *This service is free to all readers* of the THE JAIMINI ASTROLOGICAL eMAGAZINE

**Q. 1. If two enemy planets exchange houses (ie - Sun and Sdurn) do they become temporary friends and turn into acquaintance?**

**A...** Panvarthana or exchange of houses has a such nothing to do with

temporary friendshIp. Temporary friendship is guided only by planets being at a particular distance from each other Planets , the second, third, fourth, tenth, eleventh and two fifth houses from any other planet becomes his *tatkalika* or temporary friend . Those in the rest of the houses become temporary enemies. In the example quoted, Sun can be in Caprlcorn or Aquarius with Saturn in Leo for a Panvarthana or Exchange. In either case, he will be also a temporary enemy of Saturn. Thus the Sun and Saturn become only Ati-satrus (bitter enemies when they are in exchange.

**Q. 2. What IS the sigmficance of Atmakaraka? I have no where seen It defined. Has It any connectIon with a person's finances?**

**A...** Atmakaraka's nature, as defined and described by the Sage IS -

(A 1, P 1, S 12) lis prime nature has been discussed, and its slgOlficance thus made out. 'Of course, it has connection With the Dahve's finance and all the houses It bel ng the cardinal ruling planet of a person's hfe, Influences every house of the native through connecilon etc, With other planet~ and various houses But the connectIons etc., are to be Interpreted

In terms of Jalmlm Sutras and not other wise The greatest commentator, Nil·

kantha in hiS Tlka says,-If the atma· karaka planet be ID dech ne sIgn, or ('onJOined With malefics etc, tllen dung the dasa-3ntardas3 period, It gIVes

pain, creates bondage, causes Imprlson ment, confinement etc "బంధనాది దు:ఖద: స్యాత్। while if it be in exaltatIon, or conjoined With benefics etc; , then It Will create circumstances for the release from the bondage of the worldly affaIrs, " మోక్షకర్తా భవతి" or other wise, an atmakaraka under adverse conditions of the horoscope tend, the native to commit sins, create bondage in the mundane word,- పాపకర్మ ప్రవృత్తిద్వారా బంధనద:" while a favourable Atmakaraka paves the way to virtue, salvation and so on అనుకూలస్తు జ్ఞానమోక్ష కర్తా స్యాత్" The above Sanskrit quotations are from Nllkantha's Tlka on definiton and nature of Atmakaraka.


**Q. 3. In Adhyaya I, the signficance of Atmakaraka is described. Does the 10th from Karakamsa or the 4th or 9th or any house from Karakamsa refer to the Navamsa Kundali or the Rashl Kundali?**

**A..**. All the houses referred to in Ch I, P 2 do refer to the lOth, 4th, 9th and other houses from Atmakaraka's position in the Navamsa chart, and not to Rasi Kundali at all. Treat the Atmakaraka planet of the Navamsa Kundali as the Lagna, and the other houses as its 2nd , 3rd and so on in this way. apply the sutras of *ch 1,* P. 2 and you will get marvelous predictions from the horoscope, provided it is correctly drawn up.reasons.

**Q. 3. What combinations will make one *(a)* a successful author, *(b)* a competenl photographer?**

A... Mercury should figure as the planet indicating the profession at least in one of the several ways-by being lord of the Navamsa in which lord of 10th is located. or by being lord of the house, or by being the strongest planet in the horascope, etc. The degree of success will depend upon the strength attained by that planet in the horoscope \b) SCOR PIO should figure prominently in connection with the Proffessonal bhava by being the 10th . by lord of 10, being located there. or by containing on the strongest planet of the huroscope etc.

# చర నవాంశ దశ [39వ దశ]



-సంపత్ కుమార్ మేడవరపు

**"సమగ్ర జైమిని జ్యోతిషం"**లో 38 దశలు వివరించబడ్డాయి, కానీ ఈ చరనవాంశ దశావిధానం ఏపుస్తకంలోనూ లోనూ లభించలేదు, పాత అస్ట్రాలాజికల్ మేగజైన్ లో **1948 August** దీని విధానం ఉన్నది. అది వివరించబడుతున్నది.**ఈ దశ కూడా మరణకాల నిర్ణయమునకే ఉపయోగపడును.** జైమిని మహర్షి కంఠత: ఈ దశ మరణమునకు ఉపయోగపడునని చెప్పినాడు. ఇది నియమబద్ధమైనది Conditional Dasa, అందరికీ ఈ దశ వర్తించదు.

**సూ ॥ చరనవాంశదశాయాం నిధనమ్ 3-2-34**

**Death can be found out by Chara Navamsha Dasa.**

గతంలో ఈ సూత్రానికి తప్పు వ్యాఖ్యానం చేశారు, నవాంశదశలో చరరాశి దశలో జాతకుడు మరణించునని **శ్రీ సుశీల్ కుమార్ కర్ [1955** లో తమ 3-4 అధ్యాయాల ఇంగ్లీష్ అనువాదంలో] పేర్కొన్నారు, కాని అది తప్పు. ఎందుచేతననగా,చరనవాంశదశా అనుపదమునకు సప్తమీవిభక్తి చేయగా **చరనవాంశదశాయాం** అను పదము ఏర్పడినది. నవాంశదశలో చరరాశిదశ అనునది విగ్రహవాక్యమువల్ల లభించదు.ఆ అర్థము రావలెనన్న నవాంశదశాయాం చరే అని ఉండాలి.

## ఈ దశ ఎవరికి వర్తిస్తుంది?

అధికార సూత్రములు .- **సూ ॥ చిత్త-నాథాభ్యాం రిపు-రోగ-చిత్త కర్మాణి॥ 3-2-35**

అనగా, లగ్న-ఆత్మకారకులనుంచి **ఆరవ స్థానాధిపతి** 3-6-8-12 స్థానములందున్నపుడు ఈ దశ వర్తించును. ఈ క్రింది మూడు సూత్రములూ జైమిని విధానములో బాలారిష్టమును సూచించును. సూత్రములో లగ్న-ఆత్మకారక పదములు **స్వ-పిత్ృ-చంద్రా:** అను సూత్రమునుండి అనువృత్తిగా వచ్చును.చన్ద్ర పదము అనువృత్తిగా రాదు ,కారణం ఏమిటంటే, మరణకాల నిర్ణయలో చన్ద్ర లగ్నమెచ్చటా చెప్పబడలేదు.

**సూ ॥ఇన-శుక్రాభ్యాం రోగయో: ప్రామాణ్యం నిధనమ్ 3-2-32**[2]

అనగా, రవి-శుక్రులకు 8వ రాశి దశ-అంతర్దశలు మరణమును కలిగించును.

**సూ ॥ క్రూరగ్రహేషు సద్యోరిష్టమ్**

**సూ॥ శని-రాహు-చంద్రయోగే సద్యోరిష్టమ్**

**సూ॥ కోణాశ్రయేషు సద్యోరిష్టమ్**

**6-8-12** స్థానములందు క్రూర గ్రహములున్నచో జాతకుడు పుట్టిన వెంటనే మరణించును, క్రూరగ్రహములు ఏవి? అనగా "**నరపతి జయచర్యా**" గ్రంథమునందు ఇట్లున్నది.

**శ్లో॥ శన్యర్క రాహు కేత్వారా: క్రూరా:, శేషా: శుభావహా:॥**

**క్రూరయుక్త బుధ: క్రూర: క్షీణచంద్రస్తథైవ చ॥**

[2] - **బాలకృష్ణానంద వ్యాఖ్య-** రవి-శుక్రాష్టమయో మధ్యే యద్ మహాయోగబాహుల్యం యద్వా యోగమిహ వివేక్తవ్య:। అథ ద్వితీయే "**బ్రహ్మణో యావన్మహేశ్వరార్క్ష దశాంతమాయు:**"ఇత్యుక్తం, సంప్రతి "మహేశ్వరాది బ్రహ్మంతమాయురితి వ్యత్యయందర్శయతి। **"మహేశ్వరబ్రహ్మణోరాద్యంతయో:"**

అనగా శని-రవి-రాహు-కేతువులు క్రూరగ్రహములనబడును. వీరితో చేరిన బుధుడు కూడా క్రూరగ్రహమగును, క్షీణ చంద్రుడు కూడా క్రూరగ్రహమగును.

**సూ॥ మహేశ్వర-బ్రహ్మయోరాద్యంతయో: 3-2-33**

**సూ॥ బ్రహ్మణో యావన్మహేశ్వరర్ల దశాంతమాయు: 2-1-55** అని – రెండవ అధ్యాయములో స్థిర దశా ప్రకరణములో బ్రహ్మ యున్నరాశి మొదలు మహేశ్వరుడున్న రాశిపర్యంతమూ ఆయువు ఉండునని చెప్పబడినది. ఈ చరనవాంశదశలో మాత్రము మహేశ్వర గ్రహమునుండి బ్రహ్మగ్రహ పర్యంతమూ ఆయువు ఉండును.**స్థిరదశకు ఇది వ్యతిరేకమని** గ్రహించవలయును.

కానీ ఇక్కడ ఒక ముఖ్యవిషయముగమనించవలయును.

## దశ ఏవిధంగా ప్రారంభం అవుతుంది ?

1- జన్మలగ్నము బేసిరాశి-చరరాశి అయినచో మొదటి నవాంశతో దశ ప్రారంభం అవుతుంది,తరువాత దశలు వరుసగా వస్తాయి.

2-జన్మలగ్నము సరిరాశి-చరరాశి  అయినచో లగ్నాత్ ఎనిమిదవ రాశికి మొదటి నవాంశతో దశ ప్రారంభం అవుతుంది.

3- జన్మలగ్నము సరిరాశి-స్థిరరాశి అయినచో దాని ఆరవ రాశి మొదటి నవాంశతో దశ ప్రారంభం అవుతుంది,

4-జన్మలగ్నము సరిరాశి- ద్విస్వభావరాశి అయినచో దాని సప్తమ రాశి మొదటి నవాంశతో దశ ప్రారంభం అవుతుంది.

**మిగిలిన రాశులకు** దశాక్రమము లగ్నముయొక్క మొదటి నవాంశతోనే ప్రారంభమగును.

అనంతర దశలు సరి రాశులకు వెనుకకూ-బేసిరాశులకు వరుసగానూ నడుస్తాయి.

కొందరు లగ్నం భాగలననుసరించి దశా ప్రారంభం చేయాలని అన్నారు,ఎలాగంటే తులాలగ్నం- **4°** భాగలలో ఉన్నపుడు రెండవ నవాంశతో దశ ప్రారంభించాలని అన్నారు, అది తప్పు, ఎందుకంటే "**విషమే తదాదిర్నవాంశః**" అని మహర్షి సూత్రం,అందుచేత ఆదినవాంశనే గ్రహించాలి.మరొక కారణం- జాతకుడు లగ్నం చివరి భాగలలో 29° జన్మించినచో దశా ప్రాంభం చివరి నవాంశతో మొదలవుతుంది. అపుడు ఆ రాశిదశే చివరి దశ కావలసివస్తుంది.కనుక అది తప్పు.

**రాశి బలము-** ఏ రాశి అయినా ఆ రాశ్యధిపతితో కూడినా, చూడబడినా, లేదా బుధ-గురులచే కూడినా, చూడబడినా ఆ రాశి బలమైనదిగా గ్రహించాలి.

ఈ **చరనవాంశదశలో దశా సంవత్సరములు ప్రతీరాశికి 9 సంవత్సరములు. అంతర్దశ 9 నెలలు, విదశ 22 రో॥ 12 గంటలు.**

**లగ్న- ఆత్మకారకులకు 6- 8- 10-12 రాశులు మరణమునిచ్చును.**

లగ్న-ఆత్మకారకులకు **3-6-8-12 రాశులు** అరిష్టమునిచ్చును,కనుక ఈ రాశులు జాగ్రత్తగా పరిశీలించవలయును.

## ద్వార-బాహ్య రాశులు

దశా ప్రారంభరాశి ద్వారరాశి- వర్తమాన రాశిదశ ద్వార రాశినుండి ఎన్నవ రాశి అగునో ఆ రాశికి అన్నవ రాశి బాహ్యరాశి అగును.

**ఉదాహరణ- ఓషో 11-12-1931 [ 5-13 మ॥ కూచ్ వాడా ] to 19-01-1990**

| | | | |
|---|---|---|---|
| రాహు | | లగ్నం | |
| | ఓషో | | గురు- |
| | | | |
| చంద్ర -కుజ—శని శుక్ర-బుధ | రవి- | 6 | కేతు |

ఈ జాతకములో షష్ఠాధిపతి శుక్రుడు అష్టమంలో ఉన్నాడు, కనుక చరనవాంశదశ వర్తిస్తుంది.లగ్నం సరిరాశి-స్థిరం కనుక లగ్నాత్ ఆరవ రాశి లోని మొదటి నవాంశ నుంచి దశ ప్రారంభంఅగును. అనగా మేషం నుండి చరనవాంశదశ ప్రారంభం.తదనంతర దశలు వరుసగా వస్తాయి. వీరు 69 సం॥ లు జీవించారు. వృశ్చికరాశి దశలో మరణించారు.

మేషం-వృషభం- మిథునం-కర్కాటకం-సింహం-కన్య-తుల -వృశ్చికం దశలు వచ్చాయి, వృశ్చిక రాశిలో రవి ఉన్నాడు,అది దారకారకుని[సప్తమ కారకుడు] రాశి అయినది.

ఉదాహరణ –శ్రీ పి,వి.నరసింహారావు.21-06-1928;

| | | | |
|---|---|---|---|
| చంద్ర | శుక్ర- కేతు | | కుజ- రవి- బుధ |
| 6 | శ్రీ పి,వి.నరసింహారావు | | |
| | | | గురు- శని |
| | | రాహు | లగ్నం |

ఉదాహరణ జాతకములో- లగ్నమునకు ఆరవ అధిపతి అయిన శని 12 లోఉన్నాడు, కనుక ఈ చరనవాంశ దశ వర్తిస్తుంది. జన్మలగ్నము సరిరాశి- ద్విస్వభావరాశి కనుక దాని సప్తమ రాశి మీనం మొదటి నవాంశ కర్కాటకంతో దశ ప్రారంభం అవుతుంది.కర్కాటకంసరి రాశి కనుక తదనంతర రాశులు వెనుకకు వస్తాయి.

కర్కాటకం-మిథునం-వృషభం-మేషం-మీనం-కుంభం-మకరం-ధనుస్- వృశ్చికం- ఇప్పటి వరకూ 9 రాశులయ్యాయి 9X9=81 , అనంతరం **తులారాశి దశలో** వీరు **2004-12-23**వ తేదీన మరణించారు.తులలో రాహువు ఉన్నాడు.క్రూర గ్రహములైన రవి-శనుబుధులు చూస్తున్నారు.

**ఆత్మకారకుడు=బుధుడు ; మహేశ్వర గ్రహం=శని; బ్రహ్మగ్రహము=కుజుడు;**

**మహేశ్వర-బ్రహ్మయోరాద్యంతయో:** మహేశ్వర గ్రహమునుండి బ్రహ్మగ్రహ పర్యంతమూ ఆయువు ఉండును.అనగా శని ఉన్న రాశి సింహం మొదలుకొని కుజుడున్న రాశి మిథునం వరకూ ఆయువు ఉండును. కానీ ఇచట కర్కాటకం నుంచీ తుల వరకూ ఆయువు లభించింది.

లగ్న-ఆత్మకారకులకు **3-6-8-12** రాశులు వరుసగా .వృశ్చికం-కుంభం-మేషం-సింహం-.**ఆత్మకారకుడు= బుధుడు**,ఈ బుధునికి సింహం- వృశ్చికం-మకరం-వృషభం అరిష్ట రాశులైనవి.వీటికి క్రూర గ్రహ సంబంధం లేదు. తులలో రాహువు ఉన్నాడు.క్రూర గ్రహములైన రవి-శని-బుధులు చూస్తున్నారు.కనుక తులారాశిదశలో మరణం జరిగింది.

*******

# ఎందుకు జ్యోతిష్య శాస్త్రం అభ్యసించాలి ?


-Y.V.L.N Prasad

1. నిజం నిప్పు లాంటిది అని;

2. నిజం చేదుగా ఉంటే మింగుడుకి అడ్డం పడుతుంది అని పెద్దలు చెప్పిన మాటలు జ్యోతిష్య శాస్త్రములో లోతుకు వెల్లే కొద్దీ తెలుస్తుంది. అందుకనే ఆ శాస్త్రం వంటబట్టిన వాళ్ళు చెప్పే మాటలకు నిష్టూరం ఎదురవుతుంది. అందుకే జ్యోతిష్యం మూడో కన్ను వంటిదని, చూసే కంటికి కనపడనవి కనబడుతుందని ప్రతీతి మరియు సత్యం కూడా. కావున జ్యోతిష్యం ఎవరికొరకు వారు నేర్చుకుంటే మంచిది ప్రస్తుత కలియుగములో.

సరదాగా చెప్పే మాటలలో 'Extreme' అనే మాటను సర్వ సాధారణముగా వాడుతారు, కానీ దానికి వ్యతిరేకమైన పదమును అంత ఎక్కువగా వాడరు. ఈ మాటలనే ప్రామాణికమైన వేద గ్రంధములలో 'ఉచ్చ', 'నీచ' అనే పదములతో ఉదహరిస్తారు. కానీ వీటిని జ్యోతిష్కుడు వాడితే నిష్టూరం మొదలవుతుంది. ఈ పదములకు అర్ధములు నాణెమునకు రెండు వైపులా గల బొమ్మ, బొరుసులా ఉంటుంది. ఒకటేమో +positive వైపు సూచిస్తే, రెండవది –negative వైపు తీసుకెళుతుంది. అందుకనే ఎక్కువమంది జ్యోతిష్కులు మర్యాద పూరకమైన మేలిముసుగును ధరించినట్లు కొన్ని వివరములు శాస్త్ర ప్రకారము చెప్పకూడదు అని వివరాలు దాచి వేస్తారు.

సలహా కోసం వెళ్ళినవాడు డబ్బులిచ్చి 'JACK ASS' అవుతాడు. ఇవన్నీ మన వేదములను నమ్మలేని స్థితికి దారి ఇస్తుంది. లేదా హేతువాదులకు గేలి చెయ్యడానికి

ఒక అవకాశమవుతుంది. మనం మాత్రం భారత దేశం వేద భూమి అని, కర్మ భూమి అని మన గొప్పతనమును 'మా తాతలు నేతిని తాగారు – మా మూతులు వాసన చూడండి' అనేలాగా చెప్ప కుంటాము. నేర్చుకోలేని వాడికి ఆత్మ జ్ఞానము తెలిసిన శ్రీ రమణ మహర్షి లాంటివారు 'నీవెవరో తెలుసుకో! నీ కష్టాలకు మూలం తెలుస్తుంది' అంటారు. అది తెలుసుకోవాలంటే ఈ శాస్త్ర ఔపోసన తప్పదు.

యజుర్వేదంలోని తైత్తిరియ అరణ్యకం ద్వారా తెలియచెప్పే గొప్ప రహస్యం 'మంత్ర పుష్పం' సందేశం. ఆలయాల్లోనూ, మంగళకరమైన పూజాదికాల్లోనూ చివర్లో విధిగా చదివే మంత్రం ఇది.

'*యోపాం ఆయతనం వేద*'; సృష్టి యొక్క అస్థిత్వాన్ని గ్రహించు అని,

'*ఆయతనవాన్ భవతి*'; అందుగురించి నీలో నీవే అంతర్వాసివి అగు అని

'*య ఏవం వేద*'; అదే సత్యం అని తెలియచేస్తుంది.

ఫలితముగా అగ్ని, వాయు, భూమి, నక్షత్రాలు, సూర్య చంద్రులు అందరూ నీటిలో నివాసం కలిగిన వారే అని, అన్నింటికీ నీరే ఆధారం అని తెలుస్తుంది.

అదే ఈ జ్యోతిష్య శాస్త్ర అభ్యాసములో నీవు చేసిన అంటే నీలో అంతర్లీనముగా ఉన్న ఆత్మ (split personality) తన గత జన్మల ఫలితముగా రూపాన్ని మారుస్తూ ఆత్మ పరముగా అందిన జ్ఞానముతో జనన పరంపర కొనసాగిస్తోందన్న సత్యాన్ని తెలుసుకుంటావు. పంచభూతాత్మకమైన ధరించిన శరీరం అంటే ప్రస్తుత నీ రూపం తాత్కాలికమైన అహంకారముతో జీవిస్తూ శరీరపు ఆఖరి క్షణములలో వృధా చేసిన కాలాన్ని గ్రహించి ఆధ్యాత్మికమైన స్థితికి చేరి అంతర్వాసివి కాలేక కొందరూ, అంతర్వాసివి

అయ్యే క్రమములో కొందరూ ఉంటారు. మోక్ష సాధనకు గతములో చేసిన కర్మల ప్రభావం అర్ధమయ్యే స్థితిలో జీవన మనుగడ అంతమయ్యే సూచనలు తెలుస్తాయి.

శ్లో॥ యస్య సర్వే సమారంభా: కామసంకల్పవర్జితా:

జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణాం తమాహు: పండితం బుధా:

పై శ్లోకం భగవద్గీత లో చతుర్ధ అధ్యాయం జ్ఞానయోగంలో శ్రీ కృష్ణునిచే చెప్పబడినది...మీకందరికీ తెలిసినదే. కేవలం జ్ఞాన పరిపక్వత కారణముగా చేసిన కర్మలు దహింపబడతాయి అన్న విషయం. అదే గురు, కేతుల సంయోగం ఈ జ్ఞాన మార్గమునకు దారి చూపే జ్యోతిష్య శాస్త్ర యోగం. కేతు నా: కైవల్యం అన్న జైమిని సూత్రం మోక్షానికి మూల కారణం.

ఓం ప్రధమముగా మానవ జీవితం భోగ కారకం కాకూడదు. యుగ ధర్మం అనుసరించి ధర్మ క్షీణత గుర్తిస్తే ప్రజల ఆశయం ఎందుకని భోగ జీవితం పై మల్లుతోందో అర్ధం అవుతుంది. వేద నిర్వచనం కృత యుగం నాటిది కాబట్టి ఆ తేడా ప్రస్తుతం ఇలా కనపడుతోంది. అందుకే ప్రతి జీవి అంతర్ముఖులై జన్మకు కారణం కనుక్కోవాలి.

ఆత్మ సాక్షాత్కారముగా చెప్పబడే దైవ దర్శనం అంతర్ముఖుడై ఉన్నప్పడే సాధ్యం. అపుడే ప్రతి జీవిలోని భగవంతుని దర్శనం గమనించవచ్చు. కాని చేసిన ఆగామి, ప్రారబ్ధ, సంచిత కర్మల కారణముగా జీవి బహిర్ముఖుడై 'పునరపి జననం – పునరపి మరణం' వైపు మల్లటం వల్ల మోక్షసాధనకు దూరం అవటం జరుగుతుంది.

జన్మజన్మల కారణముగా పరిణితి పొందిన ఏ కొద్ది మందో అంతర్ముఖులై పురోగతిలో అడుగు ముందుకు వేస్తారు. వారిలో మీరు ఉండాలంటే ఈ జ్యోతిష్య శాస్త్ర

అవగాహన అతి ముఖ్యం. ఆధ్యాత్మిక జీవనం కన్నా ఎన్నో రెట్లు ఫలమును ఇచ్చేది జీవన అంతర్ముఖం.

ఆధ్యాత్మికత రాబోయే జన్మ పరంపరకు సచ్చీలతను ఇస్తే ఈ శాస్త్ర జ్ఞానము గత జన్మల కర్మ శేషాన్ని నిర్మూలం చేసి జీవిత గమ్యాన్ని మోక్షపథంలో తీసుకెళ్తుంది. అందుకే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మికత కన్నా ఈ శాస్త్ర జ్ఞానం ఉత్తమ మైనది.

రాబోయే జన్మల సచ్చీలత ముఖ్యమా! కర్మ రాహిత్యము ముఖ్యమా! అన్నది జీవికున్న ఐచ్ఛికం. కాబట్టి విజ్ఞతతో ఆలోచించండి...అడుగు ముందుకు వెయ్యండి. మీ జీవన గమ్యం మీ చేతుల్లోనే వుంది అని గుర్తించండి.

జ్యోతిష్యం తెలుసుకోవడంలో మనకు అందే విషయ జ్ఞానం:

01. జాతక చక్రం ద్వారా మనకున్న పరిధులు తెలుస్తాయి. అలాగే మన బలహీనతలు తెలుస్తాయి. జీవిత ఋణ తీవ్రత, తద్వారా శత్రుత్వం తెలుస్తాయి.

02. మరో జాతక చక్రం పరిశీలన ద్వారా కంపాటిబిలిటీ/భాందవ్యం పరిమితులు తెలుస్తాయి. శత్రు మిత్రుత్వ తేడా తెలుస్తుంది.

03. వయసు ననుసరించి వచ్చే సమస్యలను జాతక చక్ర పరిశీలన ద్వారా అధిగమించవచ్చు.

04. ఉద్యోగ విషయములలో మన ఋణ భారం ఎంత? అందుకు మనకు అందే ఉపాధి అవకాశాల శోధన చేసుకోవచ్చు.

05. శుభ, అశుభ ముహూర్త నిర్ణయం బట్టి మనం చేసే ప్రతి పని అర్ధవంతమా! కాదా! అని తెలుసుకోవచ్చు.

06. అనుకోకుండా చేసే కొన్ని పనులు అంటే మన మస్తిష్కానికి వచ్చే సూచనల వల్ల ఒక్క సెకనులో మనం తీసుకునే నిర్ణయాల వల్ల జరిగే మేలు/కీడు అంచనా వేసేందుకు జాతక చక్ర పరిశీలన ఎంతో దోహదకారి.

అభ్యాసం మొదలుపెట్టండి ...... శ్రద్ధగా

కేవలం ఆకర్షణ కారణముగా శాస్త్రమును అర్థం చేసుకోవడానికి బదులు సదుద్దేశముతో నేర్చుకోండి.

మీ కర్మ రాహిత్యం ఎలా జరుగుతుందో తెలుసుకోండి. సంకల్పం అన్నది జీవిత గమ్యముగా ఉండేటట్లు చూసుకోండి.

ధన సంపాదన కొరకు కాక మీ కోసం నేర్వండి.

కాలపురుషుడి ధన స్థానం, సప్తమ స్థానం శుక్రునిది, ధనం స్త్రీ కారకం,

జ్ఞానం పురుష కారకం, పంచమ, నవమ స్థానాలు ఉన్నత విద్యకు సోపానాలు.

బ్రహ్మచర్య దీక్షలో నడుముకు దర్భల తాడు ఎందుకు కడతారో గ్రహించండి.

భక్తి పూరకమైన ఆధ్యాత్మిక జీవనం రాబోయే జన్మలలో మనస్సు అంతర్ముఖం కావాలని కోరుకుంటూ చేసే ప్రయత్నం. కాని దీక్షతో ఈ జన్మలో అంతర్ముఖులయ్యే అవకాశం ఉన్నప్పుడూ వచ్చే జన్మల కోసం ఆరాట పడటం కోరికల తీవ్రతకు మీరు బానిసలు అయినట్లే.

- : లోకాస్సమస్తా స్సుఖినోభవంతు : -

*******

# *Argala* – The Linchpin



**-Shanmukha Teli**

"There is much to be discussed about Argala" – so say the experts on Jaimini System. Yet, we never find a clear cut explanation of this concept. Of course, never did I. Am I going to clear the confusion regarding Argala in this article? No, then what is the purpose of this post?

Well, the purpose of this post is to write a very small introduction of this concept. While I was going to archives of some of the yahoo groups, I found that even the experienced teachers writing a natural malefic in 2nd house gives a malefic Argala. Yet, there are some silly argument that a planet in Virodha Argala sign do harm even if no planet in Argala sign. Some scholars write, planets in 2$^{nd}$, 4$^{th}$, 11$^{th}$ houses from any house give Argala for that house. These are very much contrast to the basic concept of Argala. This article is to introduce the Argala concept in a step by step basis, with reference to the commentaries.

Sage ***Jaimini*** stated his divine science with the word "Upadesam". The letter "U" refers to Lord Shiva. Hence Sage invocating Lord Shiva's feet started his description of the science. According to Yadava Kosa, the letter "U" refers to Lord Vishnu. So, it can be understood that the Sage invocated Lord Vishnu also. Now, Updesam is a imparting the knowledge in a very mythological and secretive way. Thus, became this Jaimini System is a very secret branch of divination and has been kept for centuries. The very next sutra deals with aspects.

**अभिपश्यन्ति ऋक्षाणि १-१-२** abhipaśyanti ṛkṣāṇi 1-1-2

**पार्श्वभे च १-१-३** pārśvabhe ca 1-1-3

**तन्निष्टाश्च तद्वत् १-१-४** tanniṣṭāśca tadvat 1-1-4

**Translation:** The above three sutras explain that Signs do aspect the frontal signs, signs in both sides and the planets there in aspect as the signs do. Here it is to be understood that Sage Jaimini gave importance to the frontal aspect. So, it is very important to first look at the frontal sign aspect, and then go from lateral aspect.

So, what Sage is instructing us? He first explained how Drishti to be reckoned from signs in contrast to the Graha Drishti. It is just like telling this another type of aspect. Then, he instructs us which does have aspect. That is, explaining planet in these signs have aspect. As a sign always have aspect on the opposite and beside signs, which is permanent doesn't add the dynamism that translates the horoscope unless there is a planet. The planet in a particular sign having aspect in Rasi Drishti will add the dynamic influence.

Let me state another Vriddha Karika explains that aspects be calculated only for planets, not for the signs, though we use the misnomer term Rasi Drishti.

**चरस्थः स्थिरगं पश्येत् स्थिरस्थः चरराशिगम्।**

**उभयस्थं तूभयगो निकटस्थं विनाग्रहम्॥**

carasthaḥ sthiragaṁ paśyet sthirasthaḥ cararāśigam ।

ubhayasthaṁ tūbhayago nikaṭasthaṁ vināgraham ॥

Then, comes the very important sutra as follows.

**दारभाग्यसशूलस्थार्गळा निध्यातुः १-१-५** dārabhāgya śūlasthārgaḻā nidhyātuḥ 1-1-5

As most of the students know, **दार = 4, भाग्य = 2 शूल = 11.**

**Translation:** So, the planets in 4th , **2nd** , **11th** from the ******, give Argala. Most scholars interpret the above word as sign. Is it correct interpretation? This question needs to be asked by every student as my guru puts it Argala is the linchpin of the Jaimini Astrology. Without understanding this Jaimini will ever be hard nut to crack. The keyword here Jaimini puts in is **निध्यातुः** What's that? It's literal meaning is the one which has sight. So, the **4**th, **2**nd and **11**th houses from the aspecting one provide the Argala. Which is the Aspecting one? Is it the sign, or all signs, or Lagna, or all the bhavas?

As Sage Jaimini mentioned all signs do aspect, then is there a need of the word Nidhyatuh in the above Argala sutra? Even without the word, the meaning suffices to say that 4th, 2nd, and 11th are the Argala places.

Another point as mentioned a couple of paragraphs above, Sage mentioned above only another drishti in contrast to longitudinal based Graha Drishti. So, here aspecting ones in the above Argala sutra are only the planets and NOT the signs. If Sage wanted to mention that signs without occupancy of a planet do aspect, then there is no meaning of specific word Nidhyatu as all signs become Nidhyata.

So, it is evident from the discussion above that only we need to calculate Argala for aspecting planet. This aspecting planet is also called Drashta which is an equivalent term of Nidhyata.

*******

**कामस्था तु भूयसा पापानाम् १-१-६**

kāmasthā tu bhūyasā pāpānām 1-1-6

**Translation**: This next sutra talks about the more than two malefic planets constitute Argala. Why more than two, why not only two? The key word here is**भूयसा**, which is plural. In Sanskrit we have sigular, dual, and plural in contrast to many other languages. So, only more than two malefic planets in 3$^{rd}$ house constitute Argala.

**रिफः नीछ लामस्था विरोधिनः १-१-७**

riḥphanīca kāmasthā virodhinaḥ 1-1-7

Translation: The planets in 10$^{th}$, 12$^{th}$ and 3$^{rd}$ respectively provide obstruction (virodha) to the Argala formed by the planets in 4$^{th}$, 2$^{nd}$ and 11$^{th}$ houses.

**न न्यूनाविबलाश्च १-१-८**

na nyūnāvibalāsca 1-1-8

Translation: The planets in the Virodha Argala signs do not obstruct when they are small in number or weaker than the planets in Argala signs.

This is very important rider as the smaller in number don't obstruct the Argala is fine, but if they are equal in number, then we need to ascertain the relative strength of the both parties and then decide the result. This is often overlooked, for the planets equal in number in both Argala and Virodha signs is not very common.

**प्राग्वत् त्रिकोणे १-१-९** prāgvat trikoṇe 1-1-9

Translation: Similarly, the trinal signs (5th, 9th signs) Argala may be understood in the above lines.

Most commentators seems to understand that 5th sign is Argala sign and the 9thsign is Virodha Argala sign. Here, it is to be noted that the Sage used plural word "TrikoNe", which means that both trines are Argala signs. The, which are the Virodha Argala signs? The riddle can be solved by taking an alternative argument that if planets are in 5th house cause Argala, then planets in 9th cause Virodha Argala and vice versa.

**विपरीतं केतोः १-१-१०** viparītam ketoḥ 1-1-10

Translation: The Argala shall be reckoned in reverse manner for the sign occupied by Ketu.

It clearly indicate that for the signs occupied by Ketu 10th, 12th, and 3rd are the Argala signs and 4th, 2nd and 11th are respectively the Virodha Argala signs. Why, we need to calculate in reverse manner for Ketu? As Ketu moves in reverse, so do the Argala calculation. If that is the case, then we need to calculate reverse manner to Rahu as well

To support this argument, we have some classical references "viparītam rāhuketvoḥ" as an alternative text. This needs to be probed further. Nevertheless, it clearly proves the concept of Argala be calculated only for planets, not to the signs.

Thus far, we have three types of Argala. Is there any difference between them, or they are same? For example is a planet in 4th is equivant to the planet in 5th? The answer is NO. There is a clear cut classification between these Argala, which I introduce below.

The Argala can be divided into three main concepts.

1. Primary Argala
2. Visesha Argala
3. Trikona Argala

**Primary Argala:** The planets in 4$^{th}$, 2$^{nd}$ and 11$^{th}$ places form primary argala. Any planet either natural benefic or malefic in these primary Argala place constitute Subha (Benefic) Argala. So, the believed notion of a natural malefic in 2$^{nd}$ house is bad is not acceptable in Jaimini System. Any planet will have a benefic bearing on the aspecting planet, if it is placed in the respective Argala houses. Similarly, we need to ascertain the strength of the planets Virodha Argala signs.

**Visesha Argala:** Only more than two malefic planets in 3$^{rd}$ house provide a benefic Argala and this Argala never be obstructed. This is a special case of Argala, which is rare and we can observe this type of Argala in the charts of Queen Victoria etc.

**Trikona Argala:** In this Argala, only benefic planets in 5$^{th}$ or 9$^{th}$ house constitute benefic Argala. For example, any natural benefic or an exalted planet in 5$^{th}$ house from aspecting planet results in benefic Argala, which is basically results in Dhana Yoga. Similarly, natural malefic or debilitated planet in 5$^{th}$ house doesn't provide Argala at all. Further Rahu in Trine definitely spoils many positive Yogas in the chart.

Well, why do you need to believe this classification, while this is not explicitely stated in Jaimini Sutras? The answer lies in the following indispensable

*-Vriddha Karika.*

**भय पुण्य विनाभावाद्रष्टुरहु शुभार्गळम्**

**स्फुट गो ज्ञेया भावात्तु विपरीतार्गळम विदुः**

**यस्य पाप शुभोवापि ग्रहस्तिष्टेत शुभार्गळे**

**तेन द्रष्टे(युक्ते)क्षितम लग्नम प्राबल्य प्राबल्यमोपकल्पते**

**यदि तस्मात ग्रहस्तत्र विपरीतार्गळ स्थितः**

**तेन द्रष्टे(युक्ते)क्षितम लग्नम दौर्बल्यमोपकल्पते**

**Translation:** Bhaya = 2, Punya = 11, vina = 4 houses from the aspecting planet are subha Argala places. Sphuta = 12, ga = 3, jneya = 10 houses are the virodhargala places. Either benefic or malefic planets in the above said Argala places results in Subha Argala. The planet aspecting Ascendant having Argala will strengthen the Lagna. If at all, planet aspecting the ascendant is having Argala obstructed by planets in Virodha Argala places, will results in weakness of the Ascendant.

As you can see from the above Vriddha Karika, it is very clear that any planet either malefic or benefic in the Argala places results in Subha (Benefic Argala) only and if the aspecting planet without being obstructed by Virodha Argala will result in strength to the bhava. So, we have an authentic information about Primary Argala. What about the other two? To be frank, we can't find much

description or usage of this Vishesha Argala involving only malefic planets in the available ancient commentaries, but for its mention in the Jaiminmi Sutras. The Trikona Argala was mentioned in Jyotisha Phalaratnamala 5th chapter as "Kone Paadamiti Brivanti". Sri Krishna Mishra mentions a variety of Argala in quantifying the strength of Argala and allots one quarter strength to the *benefic* planets in Trikona places. Remember he mentions only benefic planets in the trines and any planet in other Primary Argala places.

In the above Karika, it was mentioned only about the Ascendant only. Why only Ascendant? The answer is that it is the planet which aspects the Lagna with unobstructed Argala gives the Raja Yoga to the native. We will go into Argala Raja Yogas, may be, in Part 2 of this write up.

*******

© **First published : January-2017**

**300 ₹**

"ज्योतिष कल्पलता" जैमिनि सूत्रभाष्यम्

**English Translation of Somanātha's Sanskrit commentary**
*Kalpalatā*
**1-2-3 Chapters and 1st Quarter of 4th Chapter**

Somanātha's Sanskrit Commentary on "Jaimini Sutras"

{ **English Translation with Sanskrit Text** }

**by**

**Sampath kumar Medavarapu**

# జైమిని విధానంలో జాతక విశ్లేషణ-1

**{ ఈ శీర్షికలో వీలువెంబడి జైమిని విధానంలో ప్రసిద్ధ వ్యక్తుల జీవితాలు విశ్లేషించబడతాయి. అందులోభాగంగా మొదటిసారిగా శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారి జాతకం స్వీకరించడం జరిగింది. విశ్లషకులు శ్రీ చంద్రశేఖర రావుగారు. – సంపాదకులు }**



**- చంద్రశేఖర రావు.Ch**

**శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ; జననం 6 /7/1930**

**18, 40** నిమిషాలు శంకర గుప్తం ; Latitude 16.39; Longitude 81.85

సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ప్రఖ్యాత సంగీత విద్వాంసుడు పద్మవిభూషన్ పురస్కార గ్రహీత చలన చిత్ర నటుడు ఆయన శ్రీ మంగళంపల్లి బాల మురళీకృష్ణ గారి జాతకం వివరించడానికి ప్రయత్నం చేస్తున్నాను

జాతకుని ఆకృతి గుణగణాలు తెలుసుకొనుటకు జన్మ లగ్నాన్ని పరిగణలోకి తీసుకోవాలి.జాతకుని భౌతిక లక్షణాలు ముఖ ఛాయ వర్ణము మొదలైన విషయాలు కారకాంశ అధిపతి, నవాంశాధిపతి వర్ణద లగ్నాధిపతుల స్వభావము అనుసరించి తెలుసుకొనవచ్చును ముఖ్యంగా జాతకుని వర్ణము వర్నగల్ లగ్నం నుండి తెలుసుకొనవచ్చును. **ప్రాణ పదలగ్నం** హస్తా నక్షత్రం లో కన్యారాశిలో పడింది ఎరుపు వర్ణము కలిగిన వ్యక్తిగా మనం గుర్తించవచ్చు లగ్నాధిపతి గురువు పసుపుపచ్చ నవాంశ లగ్నాధిపతి శుక్రుడు మిశ్రిత వర్ణదలగ్నం మీనంలో రేవతి నక్షత్రంలో పడింది **కారకాంశ లగ్నం మీనం.**

**ఆరూఢ లగ్నం కన్య** అయింది లగ్నాధిపతి సప్తమ స్థానంలో ఉన్నాడు "స్వస్తేదార" సూత్రం ప్రకారం కన్య అయింది ఆరూఢ లగ్నాధిపతి బుద్ధుడు అయ్యాడు

ముఖ్యమైన గ్రహాలు గురువు శుక్రుడు, బుధుడు,కావున యొక్క గ్రహాల లక్షణాలను కలిగి ఉంటాడు,అంటే సుందరమైన అందమైన గంభీరమైన ఆకృతి మరియు మృదుత్వము మరియు కోమల తత్వము కలిగి ఉంటాడు

2 స్వభావం గుణగణాలు మరియు బుద్ధి ప్రాణపదలగ్నం పదవభావం లోపడి జాతకుడు శక్తిమంతుడైన మేధావి సామర్థ్యం కలవాడు రాజాజ్ఞను సమర్థవంతంగా అమలు చేయువాడు ధర్మ శీలత కలవాడు. కార్య కుశలుడు వీర్యవంతుడు సూక్ష్మబుద్ధి కలవాడు.చంద్రుడు స్థిరరాశి లోవుండి ఐదో స్థానం పై జైమినిదృష్టి పంచమ స్థానంలో రాహువుపై జైమిని దృష్టి - కృంగిన మనసు వ్యాకులత కలిగినవాడు

కారకాంశ మీనం లో పడితే జాతకుడు స్ఫూర్తి దాయకుడు నీతిమంతుడు. కారకాంశ నుండి మూడో భావంలో పాపగ్రహం రాహు ఉన్నందువల్ల మంచి ధైర్యవంతుడు

కారకాంశ నుంచి 5 వ భావంలో చంద్రుడు 9 వ భావంలోని కేతువుపై చంద్ర దృష్టి ఔదార్యం గల ప్రవృత్తి గలవాడు ,లగ్నాత్తు పంచమాదిపతి కుజుడు జైమిని దృష్టితో ఆత్మ కారకుని వీక్షిస్తున్నాడు మిక్కిలి బుద్ధిశాలి

లగ్నం నుండి నాలుగవధిపతి గురువు లగ్నాన్ని జైమిని, పరాశర రీత్యా కూడా వీక్షణ సౌకర్యవంతమైన సుఖ జీవనం గా. "**రాజకీయా: కామినశ్చతేంద్రియాశ్చశుక్రే**"

కారకాంశ యందు శుక్రుడున్నందున రాజ్యాధికారం గలవారు. స్త్రీలోలుడు వందేళ్లు ఇంద్రియ పటుత్వం కలవాడు ఈ జాతకుడు తిరుమల తిరుపతి దేవస్థానమున కొంతకాలం అధికారం కలిగి ఉన్నాడని తెలుస్తోంది.

**ఆరూఢ లగ్నం పరిశీలన-** "**శుభైర్నాయ్యోలాభ:**" అన్న సూత్రం ప్రకారం లగ్నాధిపతి ఏడవ స్థానంలో అక్కణ్ణించి 4వ స్థానంలో కన్య లో ఆరూఢ లగ్నం అని చెప్పుకున్నాం.

ఆరూఢ లగ్నం శుభ గ్రహయుక్తమై ఆత్మ కారకుడు శుక్రుడు 11వ స్థానంలో స్థితి న్యాయముగా నే ధనార్జన ఆకస్మిక ధన స్థానం అయిన అష్టమ స్థానం తదదిపతి చంద్రుడు స్థిర రాశిలో ఉండి చర రాశిలో ఆరూఢాత్ స్థానంలో పదకొండవ స్థానం లోని శుక్రుడును వీక్షించినందువలన విశేష ధనవంతుడు. కానీ చూచు గ్రహం నీచ నందున్దుండి నవాంశలో స్వక్షేత్రంలోకి వెళ్లడం జరిగింది ఆత్మకారకుడు యొక్క రాసి నాథుడు దృష్టి ఆత్మకారకుడు అయి వీక్షణం మంచి ఆర్థిక స్థితి కలిగింది

**"నీచే గ్రహదృగ్యోగాద్వయాధిక్యం"** అను సూత్రం ప్రకారం ద్వాదశ మందు చంద్రుడు ఉన్నందున ఆత్మ కారకుడు శుక్రుడు దృష్టి కలిగినందున విశేషముగా ఖర్చు చేయు వాడు అగును. శుభగ్రహ దృష్టి స్థితి వలన యోగ్యముగానే ఖర్చుచేసి ఉన్నాడని తెలుస్తోంది

**"అధ పదాద్వితీయస్థ కేతో:** ఫలమాహ - తత్రపదాత్ ద్వితీయోకేతుయేగేన శీఘ్రమేవవార్ధక్యచిహ్నాని భవన్తి" అన్న సూత్రం ప్రకారం ఆరూఢలగ్నానికి ద్వితీయ కేతువలన త్వరలోనే ముసలి లక్షణాలు ప్రారంభం అవుతాయి అన్న సూత్రం ప్రకారం ఈ జాతకుడు భక్త ప్రహ్లాద సినిమాలో నవభారత ధరించినప్పుడు ఆయన వయస్సు 37 సంవత్సరాలు కానీ అప్పుడు ఇతనిని గమనిస్తే ముసలి లక్షణాలు ప్రస్ఫుటంగా గోచరించాయి.

సప్తమాధిపతి సప్తమంలో ఉన్నాడు అక్కడినుండి10వ స్తానం అంటే 4లో వేయాలి

ఈ జాతకానికి సప్తమంలో సప్తమాధిపతి ఉన్నాడు లగ్నం నుండి 4 మీనం సప్తమారూఢం అయింది." లాభపదేకేంద్రేత్రికోణేవాశ్రీమంన్త:" లాభపదే అంటే కటపయ విధానంలో లాభే అంటే సప్తమం లగ్నారూడం స్థానానికి కేంద్ర స్థానంగా నీ త్రికోణ స్థానం గానీ లగ్నమునకు సప్తమారూఢ స్థానమైన ఎడల జాతకుడు శ్రీమంతుడు.

**"లగ్నపదాత్ సప్తమపదే కేంద్రే త్రికోణపచయగే సతిద్వ యోర్భార్యాభర్తోర్మైత్రి:"**

అర్గళ- భావార్గళ ఈ జాతకంలో లగ్నంలో శని సప్తమంలో మూడు గ్రహాలు ఉన్నాయి. భావార్గళ ఏర్పడింది. ఇది కూడా ఈ జాతకునికి కళత్రం ఆయుర్దాయం సంపాదన విషయంలో శుభ ఫలితాలను కలుగజేసాయి. కేతు అర్గళ "విపరీతం కేతు" కావున కేతువు నుండి వెనుకకు లెక్కించినపుడు లగ్నాత్తు పంచమాదిపతి అయిన కుజుడుతో కేతు అర్గళ కలిగింది.

దీనికి ఎనిమిదవ స్థానములో గ్రహం లేనందున ప్రతిబంధకం లేదు కేతువు ఇచ్చే భక్తి,జ్ఞానం, వైరాగ్యం అద్వైత సిద్ధికి అమరత్వ లబ్ధికి గానమే సోపానం అని నానుడి ఈయనను సంగీత సామ్రాట్ ను చేసింది.

**యోగదగ్రహం**- ఒక గ్రహానికి యోగా అనే స్టేటస్ ఎప్పుడూ వస్తుందంటే ఏదైనా గ్రహం రాశి చక్రంలో లగ్నాన్ని నవాంశ చక్రంలో లగ్నాన్ని లేదా ద్రేక్కాణచక్రంలో లగ్నాన్ని చూసినప్పడు ఆగ్రహం యోగదగ్రహం అవుతుంది.

ఈ జాతకంలో రాశి చక్రంలో లగ్నాన్ని బుధుడు చూస్తున్నాడు. ద్రేక్కాణ చక్రంలో తుల అయిన చర రాశిలో ఉండి ద్రేక్కాణ లగ్నం స్థిరరాశి అయిన సింహాన్ని చూస్తున్నందున యోగద గ్రహం అయింది సప్తమ దశమాధిపతి బుధుడు సినిమాలకు కారకుడైన రాహు నక్షత్రంలో స్థితి నొంది రాహువు, అర్గళ కలిగిన కేతు నక్షత్రంలో నక్షత్ర పరివర్తన ద్రేక్కాణంలో బుధుడితో కలసి ద్రేక్కాణలగ్నాత్ తృతీయంలో లగ్నాధిపతి రవిని ద్రేక్కాణ లగ్నాత్తు యోగకారకుడైన కుజుడిని జైమిని రీత్యా వీక్షించడం వృత్తిలో అత్యున్నత శిఖరాలకు ఎదిగాడు.

కారకాంశ రాశిలో శుక్రుడు ఉఛ్ఛ పొందినందున అధికారం రాజకీయాలు సినిమా టీవీ రంగంలో అత్యున్నత స్థానం ఉన్నత పదవి అనుభవించడం జరిగింది.

కారకాంశ మీనం అయినందువలన కొంతకాలం అభివృద్ధి కొన్నిటియందు నష్టము భౌతిక విషయాల కంటే ఆధ్యాత్మిక విషయాలయందు ఆసక్తి ధర్మబుద్ధి వైరాగ్యం ఉంటాయి. లగ్నాధిపతి గురువు కారకాంశ నుండి దశమ లో ఉండి లగ్నాన్ని

వీక్షించడం యోగసాధన,మోక్ష సాధన వేదాంత గ్రంథాలు చదవడం తన బాధ్యతను సక్రమంగా నిర్వహించడం అందరి బాగోగులను సక్రమంగా నిర్వర్తించడం సత్య గుణంతో ప్రవర్తించడం జరుగుతుంది.

**వాహనయోగం-** "**చంద్ర: కవిం కవిశ్చంద్రం పశ్యత్యపిత్యతీయగే।**

**శుక్రాశ్చంద్రే తత: శుక్రే తృతీయే వాహనార్ధవాన్.**" శుక్రుడు చంద్రుడు పరస్పరం దృష్టి కలిగి ఉన్నందున వాహనములు ఎక్కువారగుదురు. "**ఆత్మ కారకాత్ తృతీయ షష్ఠ భావ సమయో: పాపయోశ్చ రాజావో భవన్తి**" ఆత్మకారక గ్రహము నుండి తృతీయ షష్ఠ స్థానములలో నవాంశలో 3 లో రాహువు ఆరో స్థానంలో శని రాజ సమానుడు.

**సంగీతం** - సంగీతం పూర్వపుణ్య విశేషమున పట్టుబడే అపూర్వకళ.సంగీతగ్నుల జాతకాలలో మిధునరాశికి ప్రాముఖ్యం ఉంది. లగ్నంలో శని సప్తమంలో గురు,బుధ,రవులున్నారు అధిక గ్రహాలున్నరాశి బలమైనది. వాక్ రాశులు వృషభ తులలు. ఆరూఢలగ్నం కన్య అయి తులారాశి ద్వితీయ మై శుక్ర దృష్టి గాత్రసంగీతం ఇప్పడు సంగీత కళాశాలలొచ్చాయి దానిలో డిగ్రీలచ్చాయి. అయినాగురువు దగ్గర నేర్చుకున్నారు కనుక దీనికి రెండవ భావం తీసుకోవాలి కాలేజీకి వెళ్లి నేర్చుకోవాలంటే 4 భావం చూడాలి. కారకాంశ మీనం పడితే వారికి సంగీతం అంటే ప్రేమ పాటలు పాడే మంచి గాత్రం కూడా ఉంటుంది కారకాంశ నుండి తృతీయ భావము వృషభం అధిపతి శుక్రుడు ఆత్మకారకుడు అయి మీనంలో ఉఛ్చలో ఉన్నాడు కుజ శనులకు సంబంధం నవాంశలో కలిగింది మృదంగం తబలాలు, నవాంశలో ఆరూఢలగ్నాత్ ద్వితీయాధిపతి అయిన బుధుడు నక్షత్రంలో శుక్రుడు నవాంశలో ఆరూఢలగ్నాత్ తృతీయాధిపతి మరియూ నవాంశలగ్నాధిపతి మంచి గాత్రం,నవాంశ లగ్నంనుంచి పంచమాధిపతి గురువు స్వక్షేత్రములోవుండి రాశిలో బుధునితో కలవడం పైగా బుధుడు యోగద గ్రహం అయి ఉండడం 2, 3, 5

అధిపతులకు సంబంధం కలిగి ఉండడం ఫిడేలు వాద్యం పట్టుబడింది లగ్నంలో వక్రించిన శని లగ్న చతుర్థాధి పతిని మరియూ చతుర్థాత్ చతుర్థాధిపతి బుధుడు పై వీక్షణ పుట్టిన 15 రోజులకు తల్లి మరణించడం జరిగింది అందువలన వాళ్ళ అమ్మమ్మగారింటికి పంపడం జరిగింది చిన్నతనంలోనే అతని ప్రతిభను గుర్తించి సంగీత విద్వాంసుడు **పారుపల్లి రామకృష్ణయ్య పంతులు** గారి దగ్గరకు పంపడం జరిగింది.

ఇక్కడ నేనొక విషయం ప్రయత్నించిన పద్ధతి వివరించడానికి ప్రయత్నిస్తాను

ఏవ్యక్తిఅయినా సరే ఏరంగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారో ఏరంగంలో కీర్తిని ఆర్జిస్తారో చెప్పాలంటే దానిని దశమభావం నుండి తెలుసుకోవాలి

ఇక్కడ **తాజక గ్రంథంలో** వివరించిన కీర్తి సహమను తీసుకోవడం జరిగింది

దీనికి సూత్రం గురుడు- పుణ్య సహము+లగ్నం, ముందుగా పుణ్య సహమను కనుక్కోవాలి. పుణ్య సహమ=చంద్రుడు- రవి+ లగ్నం

చంద్రుడు 212°.20

రవి ---. 80-50

-------------

131.30

------------------

లగ్నం + 262°-23 =. 393.53--360=33°-53

2) గురువు --పుణ్యసహమ+లగ్నం= కీర్తి

గురువు. 69°--19

పుణ్యసహమ--- 33°-53

-----------------

35°-36

----------------

+. లగ్నం 262°- 23

---------------- =. 297°-23

కీర్తి సహమ 27° -49 లో కుజుడి నక్షత్రంలో పడింది

కుజుడు కారకాంశాత్ 11వ స్థానంలో ఉండి లగ్నాత్తదశమాధిపతి, కారకాం శాత్తు చతుర్ధ సప్తమాధిపతి అయిన బుధుడు తో కలిసి ఉండటం దశమ భావం చంద్రుడు నక్షత్రంలో పడడం ఆ చంద్రుడు కారకాంశాత్ పంచమ స్థానంలో స్వక్షేత్రగతుడవడం ఏ రంగంలో అయినా కీర్తి సన్మానాలు లభ్యమవుతాయన్నది ఇంతకన్నా స్పష్టంగా తెలియకయక్కరలేదు. **మరణించిన రోజు 22-11-2016**

1- లగ్నాధిపతి----ద్విస్వ భావ రాశిలో B

అష్టమాధిపతి-----స్థిర రాశి లో A పూర్ణాయువు

2- లగ్నం---ద్విస్వభావరాశి B

చంద్రుడు-------స్థిరరాశి C

3- లగ్నం------ద్విస్వభావరాశి B

హెూరా లగ్నం--- ద్వి స్వభావ రాశి B

**మాధ్యమాయుర్దాయం** ; మొత్తం మీద 80 సంవత్సరాలు

మారకరాశి నుంచి షష్ఠాధిపతి ఏ నవాంశ రాశిని వీక్షించునో ఆ రాశ్యాంతర్ద లో మృత్యువు రాగలదు. ఆయుష్ కారకుడైన శని లగ్నంలో ఉండి ద్వితీయ తృతీయ కారకుడైన నవాంశలో సింహంలోఉన్నాడు, కారకాంశాత్ ద్వితీయం మేషం మరియు కారకాంశాత్ అష్టమం నవాంశ లగ్నం కూడా అయిన తులను జైమిని దృష్ట్యా

వీక్షిస్తున్నందున **నిర్యాణ శుల దశలో10/7/2010 నుండి 10/7/2018** వరకు జరుగుతున్న సింహ దశలో కారకాంశాత్ మారక రాశి ద్వితీయం నుండి షష్టాధిపతి బుధుడు చరరాశిలో ఉండి స్థిరరాశి మరియు శని ఉన్న రాశి అయిన సింహాన్ని వీక్షించడం రాశ్యాత్ సప్తమం ద్వి స్వభావ రాశిలో ఉండి కన్యా రాశి ని జైమినిదృష్ట్యా వీక్షించడం చేత **సింహరాశి దశలో కన్యారాశి అంతర్దశలో** 10/7/2016 నుండి 10/11/2017 వరకు జరుగుతున్న దశలో మారకం జరిగి "దివిజ గాన గంధర్వుల గుండెలు దిగ్గురనగా" ఈ గానగంధర్వుడు అమరపురికి అరిగాడాని తెలుస్తున్నది

వ్యాసం విస్తరణ భీతిచే మరణం దశను తక్కువగా విశ్లేషించడం జరిగింది.

*******

In Somanatha's view Highest degree holder is "Bhagadhika" Atmakaraka is- Says Somanatha –he is "Wellknown to all", Is he highest minutes holder ? as taken by Sri *Vemuri Ramammurty* garu?

कारको नाम भागाधिकः | आत्मकारकस्तु प्रसिद्धः शास्त्रान्तरैरेवावगन्तव्यः | स्वकार कस्तु विलग्नाधिपः तद्बलाबल प्रकारंतु उत्तरत्र वक्ष्यते | दशाकारकास्तु यस्यां दशायां ये वक्ष्यन्ते त एव | तानप्युतरत्र विवृणुमः |

1- **Karaka 2-Atma karaka 3- Sva karaka 4- Dasa Karaka 5- bhava karaka**.

1-Karaka means who travels more degrees in a sign.2 -Atmakaraka is well known to all.3-Sva karaka means lord of Asc. His strength will be explained in later chapter. 4-Dasa karaka is the lord present Dasa. Thosewill be explained latter.

# Quiz-2 [ లోక్ సభ ఎన్నికలు ]

## బహుమతి[3] 1116 ₹

ఈ కింది **జాతకాలు** పరిశీలించి 2**019 భారతదేశ ఎన్నికలలో** –ప్రధానమంత్రి యోగం ఏ పార్టీకి ఉన్నది ? – తెలుగులోగానీ ఇంగ్లీషులో గానీ వివరించవచ్చు.కొన్ని **వివరములు ఇక్కడ ఇవ్వబడినవి.**

**Last Date; 27-February-2017**

**1-నరేంద్ర మోడి DOB = 17-09-1950; TOB=11-11 A.M; POB=Vadanagar [Gujarat]**

**2- BJP founded on April 6, 1980 . at 11:40 AM in New Delhi.**

**3-Congress [I] –founded on 2 Jan 1978, 11.50.AM in Delhi**

**4-Sonia Gandhi- 09-12-1946 ; 9.00 P.M; Lusiana**

**నియమాలు-** ప్రాచీన సంప్రదాయరీత్యా రీత్యా **రాశి-నవాంశ-ఆరూఢం** , మూడూ పరిశీలించాలి. పరాశర విధానంలోని వింశోత్తరీ లేదా జైమిని విధానం లోని ఏ రాశిదశ అయినా గ్రహించవచ్చు.జైమినితో బాటు **నాడీ - K.P** పరిశీలించవచ్చు

**జైమిని పరిశీలన తప్పనిసరి.**ముఖ్యంగా "జైమిని"విధానం పరిశీలించని ,కేవలం పరాశర విధాన విశ్లేషణలు ప్రచురణకు స్వీకరించబడవు.అందరి విశ్లేషణలూ వారి ఛాయా చిత్రములతో **ఫిబ్రవరి- సంచికలో** వరుసగా ప్రచురించబడును. ఎన్ని పేజీలయినా వ్రాయవచ్చు.


తెలుగులో-గౌతమి –Font; Size-14; Paper size -A-4


In English-Times New Roman font; Size-12; Paper size -A-4

---

[3] - **విజేతలు అధికమైనచో బహుమతి నగదు పంచబడును.లేదా బహుమతి మొత్తం పెంచబడును. ఈ విషయములో సంపాదకునిదే తుది నిర్ణయము.**

## 5- Amit Sha -10-22-1964; 5-25 A.M; Mumbai




***Good luck***

www.jaimini.org

sampathkumar57@gmail.com

**Contact through eMail only.**

**Estd - 1991**

*Jaimini Jyotisha Kendram*

**Kakinada 533 003**

**Andhra Pradesh**

**INDIA**

# *Pin-pointing "parents death"* in **"Niryana Shula Dasa"**



- **Dileep .T**

In Niryana shula dasha , we can pinpoint the death time of the Native's Parents

1) The antardasha sign aspected by the sun or venus in the sula ($5^{th}$,$9^{th}$) dasha sign reckoned from the sign occupied by the sun or venus whoever is stronger , is fatal to the father.
2) The $5^{th}$ or $9^{th}$ antardasha sign reckoned from the sun or venus in the dasha sign aspected by the sun or venus , is fatal to father.
3) The antardasha sign aspected by the moon or mars in the $5^{th}$ or $9^{th}$ dasa sign reckoned from the moon or mars is fatal to mother.
4) The $5^{th}$ or $9^{th}$ antardasha sign reckoned from the moon or mars in the dasha sign aspected by the moon or mars , is fatal to mother.
5) The dasha sign occupied or aspected by the $8^{th}$ house lord from the moon or mars or the sula dasa sign reckoned from the moon or mars.
6) The dasa sign occupied or aspected by the $8^{th}$ house lorm from venus or sun or the sula ($5^{th}$,$9^{th}$) dasa sign reckoned from the sun or venus , is fatal to father.
7) If janma lagna is **Aries ,Leo** dasa sign is fatal to father, Cancer dasa sign is fatal to mother.
8) The dasa sign occupied or aspected by sun and mercury is fatal is father.
9) Generally Leo,Capricorn, Aquarius dasa signs are fatal to father.
10) Generally Cancer ,Libra,Taurus ,Scorpio dasa signs are fatal to father.
11) If the sun or venus whoever is weaker , is connected with malefics by aspect or conjunction , the sula dasa signs of the sun or venus or the dasa signs aspected by the sun or venus are fatal to father.
12) If the Moon or Mars whoever is weaker , is connected with the malefics by aspect or association , the sula dasa signs of the moon or mars are fatal to mother.

14) If the sun or venus whoever is stronger if connected with the benefics the sula dasa signs from the sun or venus, or the dasa signs aspected by the sun or venus ,are fatal to father.

15) If the moon or Mars whoever is stronger is connected with the benefics , the sula dasa signs from the moon or mars are fatal to mother.

16) If the sun or venus is connected with Saturn , Mars , Rahu/Ketu , by aspect or association , death of father is probable before 12 yrs of age of the native.But the aspect of the sun or any benefic may avert it.


17) If the Moon or Mars is connected with Saturn , Mars Rahu/Ketu by aspect or association , death of mother is probable before 12 yrs of age of the native.

**NIRYANA SHULA DASA:**

This is one of the Most famous dasha "NIRYANA SHULA DASHA" which is used only for death time calculation.

**EXAMPLE CHART-** Name- **Sri M. Sampath Kumar**.

Date: May 21, 1957; Time: 7:53:16 pm
Time Zone: 5:30:00 (East of GMT) ; Place: Kakinada




**Parents death took on- father of the native died in November 3 , 1969**

- **Mother of the Native died in January 25,1993.**

**FATHER DEATH TIME ( NOV 3,1969 )**

**DBA- CANCER/GEMINI/AQUARIUS.**

NOTE: Here the RULES 8,9,11,15 are applicable here

1) **RULE 8: The dasa sign occupied or aspected by sun and mercury is fatal is father**.

   *Applicability: Here the sun posited in Taurus sign aspects dasha sign cancer and mercury posited in Aries and this sign aspects Aquarius Prathyantara Dasa .*

2) **RULE 9: Generally Leo,Capricorn, Aquarius dasa signs are fatal to father**

   *Applicability: Here the Aquarius is Prathyantara dasha when his father death time.*

3) **RULE 11: If the sun or venus whoever is weaker , is connected with malefics by aspect or conjunction , the sula dasa signs of the sun or venus or the dasa signs aspected by the sun or venus are fatal to father.**

   *Applicability: Here Malefic* **Rahu** *posited sign Libra aspects Sun,Venus posited sign Taurus.*

4) **RULE 15: If the sun or venus is connected with Saturn , Mars , Rahu/Ketu , by aspect or association , death of father is probable before 12 yrs of age of the native.But the aspect of the sun or any benefic may avert it.**

   *Applicability: Here Malefic* **Rahu** *posited sign Libra aspects Sun,Venus posited sign Taurus. .That's why Native father died when Native is 12 yrs of Age.*

**MOTHER DEATH TIME ( JAN 25,1993 )**

**DBA - LIBRA/AQUARIUS/ARIES.**

Here the RULE 3,RULE 4,RULE 10 RULE 12 are applicable here.

**RULE 3: The antardasha sign aspected by the moon or mars in the 5th or 9th dasa sign reckoned from the moon or mars is fatal to mother**.

*Applicability: Here the Moon posited in sign Aquarius and Mars posited in Gemini sign. Dasha Libra is 5th sign and 9th sign from Mars and Moon respectively and Moon posited sign Aquarius aspects Libra*

**RULE 4: The 5th or 9th antardasha sign reckoned from the moon or mars in the dasha sign aspected by the moon or mars , is fatal to mother.**

*Applicability: Here the antardasha Aquarius is 9th from Mars and dasha Libra is aspected by Moon posited sign Aquarius.*

**RULE 10: Generally Cancer ,Libra,Taurus ,Scorpio dasa signs are fatal to mother**.

*Applicability: Here Libra is Dasha was running during his mother death time.*

**RULE 12 If the Moon or Mars whoever is weaker , is connected with the malefics by aspect or association , the sula dasa signs of the moon or mars are fatal to mother**.

*Applicability: Here Mars is stronger and Moon posited in sign Aquarius is aspected by Aries sign where Malefic Ketu posited .*

*******